వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 31, జనవరి, 2023    16 పేజీలు


## ఫిబ్రవరిలో పోడు భూముల పట్టాల పంపిణీ

గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్




16లో..




# అమలుకు నోచని.. హామీ!

2 లో..

ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలు

పే స్కేల్ జీవో విడుదలకు డిమాండ్

ఆందోళనలకు సిద్ధమవుతున్న విఆర్ఏలు

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్** ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కారం కావడం లేదు. పలు దఫాలుగా ఆందోళనలు చేపట్టినప్పటికీ పరిష్కారం కావడం లేదు. ప్రభుత్వం హామీ ఇస్తుందే తప్ప అమలు జరపడం లేదు. చాలీచాలని వేతనాలు. పే స్కేల్ లేదు. పదోన్నతులు కల్పించడం లేదు. అధిక పనిభారం. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని 2017 నుండి విలేజ్ రెవిన్యూ అసిస్టెంట్స్(విఆర్ఎ) దశల వారీగా ఆందో ళన చేశారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఎదుగుదల లేకుండా ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. గ్రామాల్లో రెవిన్యూశాఖకు సంబంధించి ఏ సమస్యలు ఉత్పన్నమైనా ముందుగా అధికారులకు తెలియ పరిచేది విఆర్ఎలు. ఆ తరువాత అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతారు. గ్రామాల్లో ప్రముఖ పాత్ర వహిస్తున్న తమ సమస్యలపట్ల నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని వారు అంటున్నారు.

సమస్యలు పరిష్కరించాలని 2022, జూలై 25న రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఎలు సమ్మె ప్రారంభించారు. అదే సంవత్సరం అక్టోబర్ 12 వరకు 80 రోజుల పాటు సమ్మె చేశారు. ఈ క్రమంలో వివిధ పార్టీల నాయకులు సమ్మెకు మద్దతు ప్రకటించి న్యాయపరమైన విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె ఉధృతమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి మునుగోడు ఉప ఎన్నిక అవగానే ఇచ్చిన హామీ అమలు చేస్తామని సమ్మెను విరమింపజేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి కెసిఆర్ విఆర్ఎలకు పే స్కేల్ ఇచ్చేందుకు జీవో జారీ చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ అమలు చేయలేదు. దీంతో మరోమారు ఆందోళన చేసేందుకు విఆర్ఎలు సిద్ధమవుతున్నారు. ఫిబ్రవరి 3 నుండి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నందున సదరు సమావేశాల్లోనైనా ఇచ్చిన హామీ అమలు చేస్తూ జీవో జారీ చేయాలని విఆర్ఎలు కోరుతున్నారు.





# 'మెగా' నిర్లక్ష్యం!

నిర్వహణకు దూరంగా మెగా పార్కు

ఎండిపోతున్న మొక్కలు

నిరుపయోగమైన నిధులు

సౌడు భూమి అంటున్న నిర్వాహకులు



2 లో..

గూడూరు, ప్రభాతవార్త

అడవుల విస్తీర్ణాన్ని పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మండలానికో మెగా పార్క్(భృహుత్ పల్లె ప్రకృతి వనం) ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గూడూరు మండలంలో నెలకొల్పిన మెగా పార్క్ నిర్లక్ష్యపు నీడలో మగ్గుతున్నది. ఇందులో నాటిన మొక్కలన్నీ నిర్వహణలోపం కారణంగా ఒకటొకటిగా ఎండిపోతున్నాయి. పట్టించుకునే వారు లేక పార్కులో మొక్కల చుట్టు గడ్డి తుప్పలు కమ్ముకుంటున్నాయి. మొక్కల పెరుగుదలకు నీరు పెట్టని పరిస్థితి నెలకొని ఉంది. మొక్కలకు నీరందించేందుకు పార్కులో ఏర్పాటు చేసిన పివిసి పైపులు ధ్వంసమైపోయాయి. పక్కనే ఉన్న వాగు నుండి పార్క్‌లోకి నీరు లిఫ్ట్ చేయడానికి వేసిన పైపులైన్ కూడా ధ్వంసమై పోయింది. దీంతో మొక్కలతో కళకళలాడాల్సిన పార్క్ వెలవెలబోతున్నది.



16లో..

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



## సమాజంలో ఉన్నతమైన వృత్తి జర్నలిజం

జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య




16లో..

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన నూతన డిసిపిలు



2 లో..

**వరంగల్ క్రైం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఫ్రంట్ జోన్ డిసిపిగా ఎంఎ బారి, ఈస్ట్ జోన్ డిసిపిగా పుల్లా కర్ణాకర్‌లు సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎవి.రంగనాథ్ ఐఎఎస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మహానగరంలో లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని పెండింగ్ ఫిర్యాదులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అనాథల అరిగోస దీక్షకు ములుగు అనాథలు

**అనాథలకు బడ్జెట్‌లో కేటాయించాలి**

**నెమలి నర్సయ్య మాదిగ**

ములుగు, జనవరి 30, ప్రభాతవార్త : హైదరాబాద్‌లో అనాథల హక్కుల పోరాట వేదిక, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, వీహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేపట్టిన అనాథల హక్కుల అరిగోస దీక్షకు ములుగు జిల్లా నుండి అనాథలు అత్యధికంగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాదిగ దండోర జాతీయ సీనియర్ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 6 లక్షల 50 వేల మంది అనాథలు ఉన్నారు. అందరిని ప్రభుత్వం ఆదుకుంటుందని పేర్కొన్న సిఎం కేసిఆర్ ఏడు సంవత్సరాల ఏడు నెలలు గడిచినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో అనాథ హక్కుల పోరాట సమితి ఆవిర్భవించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఉద్యమించడం కోసం జరుగుతున్నటువంటి కార్యాచరణకు అనాథలు అత్యధికంగా హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అనాథలకు ఇచ్చిన హామీలపై బిజెపి పార్టీ కూడా విమర్శించకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. అనాథలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 5 శాతం రిజర్వేషన్ కేటాయించి విద్యా ఉద్యోగ సంక్షేమ ఉపాధి రాజకీయ రంగాలలో వారి వాటాను వారికి తేల్చి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనాథ పిల్లలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని, బడ్జెట్‌లో




కొంత ప్యాకేజిని కేటాయించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా నాయకులు నదునూరి రమేష్ మాదిగ, అనాథ హక్కుల పోరాట వేదిక జిల్లా ఆర్గనైజర్ పోతుల కిరణ్, ములుగు టౌన్ అధ్యక్షులు మరాఠీ రవీందర్, అనాథ హక్కుల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ నూనావత్ శ్రావణ్ నాయక్, 36 మంది అనాథ పిల్లలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సబ్ రిజిష్టర్ తస్లీమా మహ్మద్

ములుగు రూరల్, ప్రభాతవార్త : సోమవారం రోజున ములుగు మండల రాయినిగూడెం గ్రామానికి చెందిన యాట కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా వెళ్ళి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఆయన మరణం బాధాకరమని, మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి



సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను తస్లీమా ఓదర్చారు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు అందించిన సహృదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు కుమారస్వామి

**సంతాపసభలో ప్రజా సంఘాల నాయకులు**

ములుగు టౌన్, జనవరి 30, ప్రభాతవార్త : మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన యాట కుమారస్వామి మృతి తీరని లోటని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ప్రజా సంఘాల నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కుమారస్వామి సంతాప సభ నిర్వహించగా జాక్ నాయకులు ముంజాల భిక్షపతి గౌడ్, రైతు సంఘం నాయకులు గఫర్‌పాషా, సీపీఎం నాయకులు ఎండి అమ్జద్ పాషాలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం పోరాటాలు నడిపి,జైలు జీవితం అనుభవించిన వీరయోధుడు కుమారస్వామి అని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు బొమ్మెడ సాంబయ్య, లక్నవరం సొసైటీ అధ్యక్షులు పులిగుజ్జు వెంకన్న, మాజీ



ఎంపిటీసీ లింగంపెల్లి సంపత్‌రావు, సత్య నారాయణరావు, సర్పంచులు బద్దుల లక్ష్మి, మాలోత్ రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు ప్రోగ్రాంను విజయవంతం చేయాలి

**తహసీల్దార్ సత్యనారాయణ స్వామి**

ములుగు, జనవరి 30, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని ములుగు తహసీల్దార్ సత్యనారాయణ స్వామి అన్నారు. రాయినిగూడెం పిహెచ్‌సి పరిధిలోని సర్వాపూర్ గ్రామంలోని కంటి వెలుగు క్యాంపును ఆయన సోమవారం సందర్శించారు. వైద్యాధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి జబ్బుల నివారణకు ఈ ప్రోగ్రాంలో ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రావణ్, ఆప్తాల్మిక్ వినయ్, డీఈఓ మమత, ఏఎన్ఎంలు ఉపేంద్ర, సులోచన,



ఆశాలు రమ, మమత, ఈశ్వరి, సారలక్ష్మి, ధనలక్ష్మి, మాజీ ఎంపిటీసీ ఆవుల నాగమణి

# కరపత్రంను అవిష్కరించిన జడ్‌పిచైర్మన్ కోరం

బయ్యారం జనవరి 30 ప్రభాతవార్త: బిసి సంక్షేమ సంఘం అద్వర్యంలో హలో బిసి చలో డిల్లీ కార్యక్రమంను చేపట్టారు. ఫిబ్రవరి 6,7,8 లలో డిల్లీ పార్లమెంటు పరిదిలో ఉన్న జంతర్ మంతర్ వద్ద చేపట్టే దర్నాను విజయవంతం చెయ్యాలని బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాద్యక్షుడు కొత్త వినయ్ బాబు కోరారు.సోమవారం మండల కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జడ్‌పి చైర్మన్ కోరం కనకయ్య చేతుల మీదుగా కరపత్రంను అవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మండల ప్రదాన కార్యదర్శి గండు సురేష్ కుమార్ గౌడ్, కోశాదికారి కీర్తి ఉదయ్‌మేరు, రామచంద్రాపురం సర్పంచ్ పోలెబోయిన వెంకటేశ్వర్లు, మండల బిఆర్ఎస్ నాయకులు రెంటాల బుచ్చిరెడ్డి,వార్డుసభ్యులు సుమన్ ,బిఆర్ఎస్,బిసి నాయకులు నందగిరి భద్రయ్య, పగడాలశ్రీనుగౌడ్, శ్రీనుగౌడ్ ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# కంటి వెలుగు ప్రోగ్రాం విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-తహసిల్దార్ సత్యనారాయణస్వామి స్వామి**



ములుగు రూరల్, ప్రభాతవార్త : సోమవారం రోజున ములుగు మండలం రాయినిగూడెం గ్రామ పీహెచ్‌సీ పరిధిలోని సర్వపూర్ గ్రామంలోని కంటి వెలుగు క్యాంపును ములుగు తహసిల్దార్ సత్యనారాయణస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులకు వైద్య సిబ్బందికి పలు సూచనలు చేసి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటి వెలుగు ప్రోగ్రాం విజయవంతానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రావణ్, ఆప్తమాలిక్ వినయ్, డీఈవో మమత, ఏఎన్ఎంలు ఉపేంద్ర, సులోచన, ఆశాలు రమ, మమత, ఈశ్వరి, సారలక్ష్మి, ధనలక్ష్మి, మాజ ఎంపీటీఈ ఆవుల నాగమణి, లక్ష్మీనారాయణ, తదతరులు పాల్గొన్నారు.

# యాట కుమారస్వామి మృతి సమాజానికి తీరని లోటు

ములుగు రూరల్, ప్రభాతవార్త : సోమవారం రాయిగూడెం గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో యాట కుమారస్వామి సంతాప సభ ప్రజాసంఘాల నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సంతాప సభకు ప్రజాసంఘాల ఏజేసీ నాయకులు ముంజల భిక్షపతిగౌడ్, రైతు సంఘా నాయకులు గఫర్ పాషా, సీపీయం నాయకులు ఎం.డీ అంజద్‌భాష ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ .. యాట కుమారస్వామి గత 40 సంవత్సరాల నుండి ఆదివాసీ హక్కుల కోసం అన్ని వర్గాల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు నడిపారని, ఎన్నో జైలు జీవితం అనుభవించారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బొమ్మెడ సాంబయ్య, లక్నవరం సొసైటీ అధ్యక్షులు అధ్యక్షుడు పులిగుజ్జు వెంకన్న, మాజీ ఎంపీటీసీ లింగంపల్లి సంతప్‌రావు, సత్యనారాయణరావు, పెగడపల్లి కొత్తూరు సర్పంచ్‌లు బద్దుల లక్ష్మీ, మాలోత్ రవీందర్, పారిజాతం తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ చైర్మన్ నిధి నుండి 3.50 లక్షల నిధి మంజూరు



ములుగు టౌన్, జనవరి 30, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలో గల గట్టమ్మ దేవాలయం వద్ద మిని మేడారం జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు కల్పిస్తుందని, ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష అన్నారు.సోమవారం జిల్లా పంచాయితీ అధికారి వెంకయ్య, జాకారం సర్పంచ్ దాసరి రమేష్‌లతో కలిసి గట్టమ్మ దేవాలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.అందులో భాగంగా జెడ్పీ చైర్మన్ నిధి నుండి మరుగుదొడ్ల ఏర్పాటు కోసం 3 లక్షల యాభై వేల రూపాయలను జెడ్పీ చైర్మన్ మంజూరు చేశారు.

# పరకాల వార్త

## మంత్రుల సమక్షంలో బీఆర్ఎస్‌లోకి పలువురు కాంగ్రెస్ నేతలు

### కేసిఆర్ నాయకత్వం దేశానికి ఎంతో అవసరం

### మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి

పరకాల, జనవరి 30, ప్రభాతవార్త



సీఎం కేసిఆర్ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలంలోని కాంగ్రెష్ పార్టీకి చెందిన వైస్ ఎంపిపి, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లతో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంత్రులు తన్నీరు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావుల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసి కేసిఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఏకైక ధ్యేయంగా పనిచేస్తున్న భారత రాష్ట్ర సమితి పార్టీని మరింత పటిష్టం చేసుకోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో అందరు భాగస్వామ్యం కావాలని సూచించారు. పార్టీ కార్యకర్తలను అన్ని విధాల కాపాడుకుంటామని హామి ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను మరింతగా ప్రజలకు తీసుకెళ్లేందుకు పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. సీఎం కేసిఆర్ విధివిధానాలకు ఆకర్షితులమై తాము బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో గీసుగొండ వైస్ ఎంపిపి రడం శ్రావ్య భరత్, రాంపూర్ సర్పంచ్ గాజర్ల గోపి, మచ్చాపూర్ మాజీ సర్పంచ్ నమిండ్ల మానస, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలబోయిన గోవర్ధన్, పోలబోయిన శ్రీనివాస్, కందికొండ రాజు, ఇట్టూరి గురువయ్య, యూత్ లీడర్లు పోలెబోయిన సంపత్, గాజర్ల రంజిత్, పేర్ల శ్రావణ్, మంద అనిల్, పులి నాగేశ్, దండబోయిన సుమన్, పోలెబోయిన రాము తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత దాన్నోజు శ్రావణ్‌కుమార్, గీసుగొండ మండల అధ్యక్షులు వీరగోని రాజ్‌కుమార్, జడ్పిటిసి పోలీస్ ధర్మారావు, పుండు జైపాల్‌రెడ్డి, జూలూరి లెనిన్, యాత్ర బాలకృష్ణ, రైతు యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రాయపర్తి, జనవరి 30, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన చందు ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి కుటుంబ సభ్యులను స్థానిక సర్పంచ్ గారే నర్సయ్య పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్ద మనుషులు కాసరబోయిన రాజుయాదవ్, సారమ్మ, రాంబాబు, కుమారస్వామి, సోమయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# శరవేగంగా వంద పడకల ఆసుపత్రి పనులు

### పేదలకు మెరుగైన చేరువ కానున్న వైద్యం

### మెడికల్ హబ్‌గా పరకాల

### అందుబాటులోకి రానున్న అత్యాధునిక సేవలు

పరకాల- ప్రభాతవార్త



పరకాల నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న ముప్పై పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా విస్తరిస్తూ రూ.35 కోట్లతో చేపడుతున్న నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కృషితో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నిధులు మంజూరు చేయగా రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి గత ఏడాది శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గతంలో పరకాల పాత తాలూకా కేంద్రంగా కూడా విరాసిల్లింది. పరకాల డివిజన్ పరిధిలో అధికంగా దళితులు వెనుకబడిన వర్గాల వారే ఉండడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునే వారే అధికంగా ఉన్నారు. కానీ దశాబ్దాలుగా ఇక్కడ పాలకులెవరు వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టే దిశగా అడుగులు వేయలేదు. దీంతో పరకాల పరిసర ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం వరంగల్ హన్మకొండ ఆసుపత్రులకు వెళ్లాల్సి వచ్చేది. స్థానికంగా కేవలం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఉండడంతో సరైన పూర్తి స్థాయి వైద్యం అందే పరిస్థితి లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పుల పాలైన సందర్భాలు అనేకం ఉన్నాయి. నిరుపేదలు ఆపరేషన్ లేకుండా ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు పొందే అవకాశం లేకుండా పోయింది. అత్యవసర సమయాల్లో ఆర్తో, హార్ట్, బీపీ, షుగర్ వంటి సేవల కోసం స్థానిక 30 పడకల ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రి సేవల కోసం వెళ్లలేక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి వేలాది రూపాయలను ధారబోసే దుస్థితి ఉంది. ఇలాంటి సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్థానిక ప్రజల సౌకర్యార్థం కోసం ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా మాట్లాడి ఇక్కడ ఉన్న 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడేషన్ చేయంచడమే కాకుండా సంబంధిత నిధులను పట్టుబడి మంజూరు చేయించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఏమొస్తుందన్న సమైక్య పాలకుల తలదన్నేలా పరకాలలో కూడా వంద పడకల ఆసుపత్రి మంజూరు చేయించడమే కాకుండా నిర్మాణ పనులను సైతం శరవేగంగా చేపట్టడం పట్ల స్థానికులు, సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరికొద్ది నెలలోనే భవన నిర్మాణ పనులు పూర్తయి. పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా కాంట్రాక్టర్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఒత్తిడి చేస్తున్నారు. ఈ వంద పడకల ఆసుపత్రి నారమ్మం పూర్తయితే ప్రజలకు ప్రసూతి ఆర్తో జనరల్ మెడిసిన్ వంటి సేవలన్నీ కూడా పూర్తి ఉచితంగా అందుబాటులోకి రానున్నాయి. దాంతో పాటు అత్యంత ఖరీదైన సీటి స్కానింగ్ ఎంఆర్ వంటి ఎన్నో అధునాతన పరీక్షలు కూడా పూర్తి ఉచితంగా ప్రజలకు అందనున్నాయి. సుదూర వైద్య ప్రయాసలకు ఉపశమనం కలుగుతుందని ఈ ప్రాంత వాసులు భావిస్తున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న షుగర్, కిడ్నీ, వ్యాది గ్రస్తులు నిత్యం ప్రైవేటు రక్త పరీక్షా కేంద్రాల్లో వేలాది రూపాయల ఫీజులు కట్టలేని పరిస్థితి ఆసుపత్రి ఏర్పాటుతో మోక్షం కలుగనుంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేయనున్న ఈ డయగ్నసిస్ కేంద్రంలో అత్యంత వేగంగా, కచ్చితమైన రిపోర్టులు నిరుపేదలకు ఉచితంగా అందనున్నాయి. డిజిటల్ ఎక్స్ రే, ఈసీజీ వంటి వాటితో మరోన్నో డయాగ్నసిస్ సేవలు రేడియాలజీ ల్యాబ్ ద్వారా అందుతాయి. 4 నుంచి 5 ఆపరేషన్ థియేటర్లు కూడా ఈ కొత్త ఆసుపత్రి భవనంలో ఏర్పాటు కానున్నాయి. ఇప్పటి వరకు ఉన్న బ్లడ్ స్టోరేజికి అదనంగా పూర్తిస్థాయి బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కానుంది.

**మారుతున్న పరిస్థితుల దృష్ట్యా....**

నియోజకవర్గ కేంద్రంగా ఉన్న పరకాల మున్సిపాలిటీ పరిధిలో సుమారు 50వేల జనాభా ఉంది. అప్పటి అవసరాలకు అనుగుణంగా 30 పడకల సాధారణ ఆసుపత్రిని నిర్మించినప్పటికి మారుతున్న పరిస్థితులు, పెరుగుతున్న జనాభా, వ్యాధుల తీవ్రతతో పాటు వసతులు కరువయ్యాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఎమ్మెల్యే కృసితో కార్పొరేట్ వైద్య సేవలు చేరువకానున్నాయి. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వరంగల్, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిందే. అవసరమైన రక్తం, డయాగ్నసిస్, స్పెషలిస్ట్ డాక్టర్లు, ఐసీఐయు వంటి అధునాతన వైద్య సేవలకు ఈ ప్రాంతం నోచుకోలేకపోయింది. అటువంటి ఖరీదైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందనుండడంతో ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పేదలకు అండగా సీఎం కేసిఆర్

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, జనవరి 30, ప్రభాతవార్త



పేదలకు అండగా ముఖ్యమంత్రి కేసిఆర్ నిలుస్తున్నారని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం గొప్ప వరమని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికుడ, ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన 116 మంది కళ్యానలక్ష్మి లబ్ధిదారులకు గాను రూ.1 కోటి 16లక్షలకు పైగా విలువ చేసే చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం నిరుపేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలవాలనే ఆలోచన రాలేదన్నారు. బడుగు బలహీణ మైనారిటీ వర్గాల సంక్షేమం టిఆర్ఎస్ ప్రభుత్వం ధ్యేం అన్నారు. గత ప్రభుత్వాల హయంలో గ్రామీణ ప్రాంతాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం... పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రతి నెల గ్రామపంచాయతీలకు నిధులు అందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పరకాల, నడికుడ, ఆత్మకూరు, దామెర మండలాల ఎంపిపి, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతుబందు సమితి సభ్యులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, జనవరి 30. ప్రభాతవార్త



దేశానికి మహాత్మగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన ఎంతో మంది మహానుభావులలో మహాత్మగాంధీ పేరు ఎప్పుడు మొదట ఉంటుందని, అసత్యాన్ని విడనాడి సత్యాన్ని చేపట్టి ధర్మమార్గంలో నడిచి, బ్రిటిష్ వారి తరిమి కొట్టిన గొప్ప నేత గురించి మనం తప్పకుండా తెలుసుకోవాల్సిందేనన్నారు. గాంధీ మన దేశానికి చేసిన సేవలను మనం మరిచిపోలేమని తెలిపారు. సత్యం అహింసలనే తన ఆయుధాలుగా స్వతంత్ర్య పోరాటం సాగించిన మన జాతిపిత మహాత్మగాంధీ అని అలాంటి గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యం నేడు ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ పరకాల నడికూడ, ఆత్మకూరు, దామెర మందడలాల ఎంపిపి, జడ్పిటీసీలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మార్కెట్ చైర్మన్లు, రైతుబందు సమితి సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టురోగులను ఆదరిద్దాం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

**డాక్టర్ సాంబశివరావు**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*
కుష్టు వ్యాధి రోగులను ఆదరించి సమాజంలో వారిని భేదాభిప్రాయాలు లేకుండా గౌరవించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సాంబశివరావు తెలిపారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నిర్మూలన దినోత్సవం సోమవారం ఫాతిమానగర్‌లోని సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు రోగుల పట్ల సమాజంలో తక్కువ చూపు చూడకుండా ప్రతి ఒక్కరు గౌరవించాలని ఆయన తెలిపారు. ఈ వ్యాధిమైక్రో బ్యాక్టీరియం లేప్రే అని బ్యాక్టీరియ వలన వచ్చే అతి సామాన్యమైన వ్యాధి అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కుష్టు వ్యాధి ముఖ్యంగా చర్మానికి నరాలకు సోకుతుందన్నారు. ఈ సందర్భంగా 60మంది కుష్టు రోగులకు పండ్లు, ఎంసిఆర్ చెప్పులు, దుప్పట్లు మందులు పంపిణీ చేశారు. డిహెచ్ఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రెండు వారాల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో మదన్‌మోహన్‌రావు, డిప్యూటి డీఎం అండ్‌హెచ్‌వో యాకుబ్‌పాషా, మెడికల్ ఆఫీసర్ డా.జెరూష స్రుజన రెవరెండ్ ఫాదర్ జెరోమ్, డీఈఎంవో అశోక్‌రెడ్డి, డిపిఎమ్‌వో కొమురయ్య, సర్వ ప్రేమ వెల్ఫేర్ సొసైటి సభ్యులు సెక్రెటరీ ప్రభాకర్, భాస్కర్‌రెడ్డి, సదానందం, సత్యప్రకాష్, యూసిస్ రాజేందర్, సెంటాన్స్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి

*జనగామ, జనవరి30 ప్రభాతవార్త :*
జనగామ పట్టణం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 75వ గాంధీ వర్ధంతి పట్టణ అధ్యక్షుడు అరుగుల శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు మహంకాళి హరిశ్చంద్ర గుప్తా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బిజ్జాల నవీన్, ఆర్యవైశ్యసంఘం ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, మాజీ అధ్యక్షుడు పజ్జూరి జయహరి, జిల్లా ఉపాధ్యక్షులు మరానయల అశోక్, నాయకులు పాల్గొన్నారు.

**- పాలకుర్తిలో..:**
మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ, మండల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని నరగామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మాగాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధనయక్షుడు రాపాక సత్యనారాయణ, రఘు, ఆదినారాయణ, జలగంకుమార్, నాగభూషణం, నాగన్న, హరీష్, భాస్కర్, గాదెపాక భాస్కర్, ఎండి.సలీం, బైరుభార్గవ్, సురేష్, యాకయ్య, గ్రామసర్పంచ్ వి.యాకాంతరావు, ఎంపీడీవో అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శివెంకటేశ్వరచారి ఎస్ఎంసీ చైరనమన్ సమ్మయ్య, గాంధీ విగ్రహ కమిటీ అధ్యక్ష, కారనయదర్శులు సదానందం, రాపాక విజయ్, కోశాధికారి మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**- కొడకండ్లలో..:**
మండలకేంద్రంలో మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో ఉన్న గాంధీజీ విగ్రహానికి మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సురేష్‌నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెముంతల సోమనర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి మండల కారనయదర్శి ఐతరాజు, మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు ధర్మరపు భిక్షపతి, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు జాటోతు రాహుల్‌నాయక్, మండల మైనార్టీసెల్ అధ్యక్షులు ఎండి.కలీం, బీసీసెల్ అధ్యక్షులు వనభోజరమేష్ తదితరులు పాలొన్నారు.

## కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

*స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి30 ప్రభాతవార్త :*
రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా సోమవారం కాంగ్రెస్‌పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆదేశానుసారం తాటికొండ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మండల నాయకులు మార్క శ్రీనివాస్‌గౌడ్, ఎడమ కట్టమల్లు మాట్లాడారు. ంండల ఉపాధ్యక్షులు కోరుకొప్పుల మహేందర్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు నలిమెల ఏలియా, బొల్లం చంద్రశేఖర్, సీతారామచంద్రస్వామి దేవాలయ మాజీ చైర్మన్ చొక్కం రాములు, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు గూడెల్లి యాదగిరి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**- పాలకుర్తిలో..:**
భారత్ జోడోయాత్ర విజయవంతమైన సందర్భంగా శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రఘు ఆదినారాయణ, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, బమ్మెర సర్పంచ్ జలగం నాగభూషణం, నాగన్న, హరీష్, గాదెపాక భాస్కర్, ఎండి.సలీం, బైరుభార్గవ్, మహేందర్‌రెడ్డి, సురేష్, అశోక్, రమేష్, శ్రీకాంత్, నాగన్న, యాకయ్య, సుధాకర్, యాకయ్య, సంపత్, మహేందర్, రవి పాల్గొన్నారు.

**-బచ్చన్నపేటలో..:**
మాజీ టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు సోమవారం మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, కిసాన్‌స్టేట్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, చెరుకూరి శ్రీనివాస్, ఎంపీటీసీలు అల్వాల రాధ, ఎల్లయ్య, నల్లగోని పుష్పబాలకిషన్, పోచన్నపేట సర్పంచ్ గట్టు మంజుల, మల్లేశ్, పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు ప్రజా స్వామ్యం వ్యతిరేకం

**బిజెపి హనుమకొండ**

**జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*
అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య వ్యతిరేకమని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ అన్నారు. సోమవారం కమలాపూర్ బిజెపి నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తొత్తులుగా మారరని, బిజెపి నేతల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్రమ కేసులు, అరెస్టులకు కేసిఆర్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నదన్నారు. ప్రజల్లో బిజెపికి పెరుగుతున్న ఆదరణను టిఆర్ఎస్ నేతలు ఓర్వలేకపోతున్నారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్నందుకే తమ పార్టీ నేతలను అక్రమంగా అరెస్ట్




చేస్తున్నారన్నారు. అక్రమ కేసులు, అరెస్టులతో బిజెపిని అడ్డుకోలేరన్నారు. పోలీసులు అరెస్టు చేసిన బిజెపి నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విపక్షాలకు చెందిన నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం చూస్తుంటే కేసిఆర్ కుటుంబానికి బిజెపి అంటే భయం పట్టుకుందన్నారు. బిజెపి కార్యకర్తలను అరెస్టు చేయడం నిరంకుశ చర్య తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన నడుస్తుందా లేక నిజాంపాలన నడుస్తుందా. కేసిఆర్ కుటుంబ నేతల పర్యటనలు అంటే బిజెపి నాయకులను కార్యకర్తలను అరెస్ట్ చేస్తున్నారు. ఇది ప్రజాస్వామికం పిరికిపంద చర్య అన్నారు. ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో మీకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధర్మరావు తదితరులు పాల్గొన్నారు.




## పార్ట్‌టైం లెక్చరర్‌లను అప్‌గ్రేడ్ చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 30 ప్రభాతవార్త :*



కేయూలో ఫుల్ వర్క్‌లోడ్ ఉన్న ప్రతి పార్ట్‌టైం అధ్యాపకులను ఎస్ఎఫ్‌సి, రెగ్యులర్ అని తేడా లేకుండా కాంట్రాక్టు లెక్చరర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని, పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో ఈసీ మెంబర్స్ డాక్టర్ మదన్‌మోహన్‌కు ఆచార్య తాళ్లపల్లి మనోహర్‌కు రిజిస్ట్రార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందచేశారు. తమసమస్యలు తెలుసుకున్న అధికారులు ఈసీ సభ్యులు మీ సమస్యను పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం బాధ్యులు, పార్ట్‌టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో క్రికెట్ పోటీలు ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 30 ప్రభాతవార్త :*



హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడా పోటీలను సుబేదారి స్టేషన్‌హౌస్ ఆఫీసర్ (సీఐ) ఎంఎ సుకుర్ ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో సోదరభావాన్ని పెంపొందిస్తుందని, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ క్రీడకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని, ఐతే అన్ని క్రీడలను సమానస్థాయిలో ఆదరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య మాట్లాడుతూ ఆధునిక కాలంలో విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని, క్రీడల వల్లనే ఆరోగ్యం దేహ దారుఢ్యం కలుగుతాయని ఆయన అన్నారు. గెలిచిన ఓడినా సమాన స్థాయిలో ఆదరించాలని అందరు కలిసికట్టుగా క్రీడల్లో ఆడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, క్రీడావిభాగం అధ్యాపకుడు డాక్టర్ ఎటిబిటి ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఎక్సైజ్ అధికారిని కలిసిన గౌడసంఘం నాయకులు

*జఫర్‌గడ్, జనవరి30 ప్రభాతవార్త :*
మండలంలోని ఉప్పుగల్లు గౌడసంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లా ప్రొవిజినరి అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియను, పాలకుర్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లా ఉత్తమ అధికారిగా ఎంపికైనందున అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షులు కేజీకెఎస్ జిల్లా సహాయ కార్యదర్శి నాయిని యాదగిరి, కెజికెఎస్ మండల అధ్యక్షుడు గడ్డం రాజు, మోడెం వెంకటరాజం, స్వరూప సమనమయ్య, మోడం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## రాహుల్ వైపు దేశ ప్రజల చూపు

**-కాంగ్రెస్ నాయకులు**

నర్సంపేట, జనవరి 30 (ప్రభాతవార్త)

రాహుల్ వైపు దేశ ప్రజల చూపు ఉన్నదని కాంగ్రెస్ నాయకులు అన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర నేటితో ముగియనున్న సందర్భంగా యాత్రకు సంఘీభావంగా ఏఐసీసీ సభ్యులు మాజీ శాసనసభ్యులు పెద్దటు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో జయలక్ష్మి సెంటర్ నుండి వరంగల్ రోడ్డు కూడలి వరకు బైక్ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు.భారత జాతిని ఏకం చేసే లక్ష్యంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర దేశవ్యాప్తంగా ప్రజల దృష్టిని ఆకర్షించిందని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతులు పేర్కొన్నారు.రాహుల్ గాంధీ గత ఏడాది సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారి నుండి చేపట్టిన భారత్ జోడో యాత్ర 145 రోజుల పాటు 12 రాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో 4080 కిలోమీటర్లు సాగిందని ప్రకృతి విపత్కర పరిస్థితిలో కూడా రాహుల్ గాంధీ చేపట్టిన యాత్ర దేశ ప్రజల మన్ననలు పొందిందని దేశ ప్రజలను ఏకం చేయడం కోసం వారు చేసిన యాత్ర వారు చెప్పిన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ, ఓబీసీ సెల్ వరంగల్ జిల్లా



ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, మాజీ వార్డు మెంబర్ ములకల సాంబయ్య, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెపు రమాదేవి, ఓబీసీ పట్టణ ఉపాధ్యక్షులు ఒర్సు సాంబయ్య, పట్టణ ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఒర్సు శ్రీనివాస్, మనీష్, రమేష్, మదన్ గౌడ్, రవి,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, చరణ్ రాజ్, వంశీకృష్ణ, రతన్‌కుమార్,నవీన్, కిరణ్ కుమార్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రాజేష్, సాంబయ్య, శ్రీనివాస్, దేవేందర్ రాజ్, వెంకన్న, రవీందర్, కార్తీక్, వెంకన్న, సాయి పటేల్, ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, జనవరి 30, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ చుక్క రమేష్, డాక్టర్ కిరణ్‌రాజ్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి గ్రామంలో సోమవారం కంటివెలుగు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుండి కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందన్నారు. అందత్వాన్ని నివారించేందుకే కంటి వెలుగు కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబయ్య, ఏఎన్ఎం కోమల, రజిత, ఆశా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మిర్చితోటలో క్షేత్రియ ప్రదర్శన

దుగ్గొండి, జనవరి 30, (ప్రభాతవార్త)

రైతులు విత్తనాలు విత్తే ముందు మంచి విత్తనాలు ఎంపిక చేసుకొని అధిక దిగుబడులు వస్తాయని ఏరియా మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో రైతు శ్రీధర్ మిర్చితోటలో జింగాల్ సీడ్, రాజ్యలక్ష్మి మిర్చి తోటలో క్షేత్ర ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు విత్తే ముందు విత్తన శుద్ధి చేసి విత్తితే ఎలాంటి చీడ పీడలు దరిచేరవన్నారు. రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే మేలైన పంటలు వస్తాయన్నారు. ఈ విత్తనం విత్తితే ఎలాంటి వైరస్‌ను తట్టుకొని అధిక దిగుబడులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రాజేశ్వర్‌రావు, కృష్ణంరాజు, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలను సంద్వినియోగ పర్చుకోవాలి

నల్లబెల్లి, జనవరి 30, (ప్రభాతవార్త)



యూనియన్ బ్యాంక్ సేవలను ప్రతి వ్యక్తి రైతు సద్వినియోగ పర్చుకోవాలని మేనేజర్ జె.శ్యామ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ సేవలపై మేనేజర్, ఖాతాదారులకు, మండల ప్రజలకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు అందించే సరికొత్త రుణసదుపాయం యూనియన్ గోల్డ్ పేరుతో కోటి రూపాయల వరకు రుణం పొందవచ్చని ఆయన పిలుపునిచ్చారు.ఈ అవకాశాన్ని యూనియన్ బ్యాంకు కల్పించిందని అదేవిధంగా వ్యవసాయ అవసరాల కోసం ఐదు లక్షల రూపాయల వరకు 69 పైసల వడ్డీకే భూమి పత్రాలు లేకుండానే డిక్లరేషన్‌పై రుణం పొందే అవకాశం ఉందన్నారు. బంగారు ఆభరణాలపై 85 శాతం రుణం పొందే అవకాశం ఉందని అతి తక్కువ సమయంలో రుణం పొందే అవకాశం ఉందన్నారు. ఇంతటి సదవకాశాన్ని కల్పించిన బ్యాంకు సేవలను సద్వినియోగ పర్చుకొని త్వరితగతిన రుణాలు పొంది సకాలంలో రుణం చెల్లించాలని ఆయన కోరారు. బ్యాంకులో ఖాతాలేని వ్యక్తులకు తక్షణమే ఖాతా తెరిచి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రంజిత్‌కుమార్, క్యాషియర్ రామకృష్ణ, సిబ్బంది రేఖ్యా, రాజు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## నారక్కపేట కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, జనవరి 30, (ప్రభాతవార్త)

మండలంలోని నారక్కపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులుగా చిందం కుమారస్వామి, అధ్యక్షులుగా కొలిపాక పైడి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నవీన్, ఉపాధ్యక్షులుగా అదువ రాజు, గజ్జి బాబు, మాద్దుల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా పోగుల కుమారస్వామి, కార్యదర్శిగా కోడూరి రాజు, పాక కుమారస్వామిలను, యూత్, మహిళా కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇప్తారి శేఖర్‌గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు అజ్మీర శోభన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట, జనవరి 30, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మైనార్టీ గురుకులాల్లో తమ విద్యార్థులను చేర్పించాలని జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ అన్నారు. సోమవారం మండలంలోని చెన్నారావుపేట, జల్లి, ముగ్దుంపురం గ్రామాల్లో వరంగల్ రూరల్ జిల్లా జక్కలోద్దిమైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ముస్లిం, మైనార్టీ కుటుంబాలను వారు కలిశారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ మైనారిటీలో పేదలు అధికంగా ఉన్నారని ప్రభుత్వం కల్పిస్తున్న ఆదేశాలను పేద మైనార్టీ కుటుంబాలు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను మైనార్టీ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. మూడు గ్రామాల్లో కలిసి ఐదుగురిని నూతన అడ్మీషన్లు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, శేకరయ్య, కోటి నరేందర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిసిపిని కలిసిన నర్సంపేట సిఐ

నర్సంపేట, జనవరి 30, (ప్రభాతవార్త)



వరంగల్ ఈస్ట్‌జోన్ నూతన డీసీపీగా బాధ్యతలు చేపట్టిన పుల్లా కర్ణాకర్‌ను నర్సంపేట సిఐ పులి రమేష్‌గౌడ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సంపేటలో శాంతి భద్రతల పరిరక్షణ, ఇతర అంశాల గురించి డిసిపికి వివరించినట్లు సిఐ రమేష్‌గౌడ్ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు సిబ్బందిని అప్రమత్తంగా ఉంచుతూ విధులు నిర్వర్తించేలా పనిచేయాలని డీసీపీ సూచించినట్లు సిఐ తెలిపారు.

## నేటి నుండి మినీమేడారం జాతర ప్రారంభం

నల్లబెల్లి, జనవరి 30, (ప్రభాతవార్త)



నేటి నుండి ఫిబ్రవరి నాల్గవ తేది వరకు మండలంలోని నాగరాజుపల్లి మద్దిమేడారం మినీజాతర నిర్వహించనున్నట్లు జాతర కమిటీ చైర్మన్ చిట్యాల సీతారామ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు అమ్మవారి జాతర ప్రాంగణంలో మండమెలుగు కార్యక్రమం జరుగుతుందని ఫిబ్రవరి 1న అమ్మవార్లకు అలంకరణ, రెండో తేదిన వన దేవతలకు చీర కట్టించుట కార్యక్రమం మూడో తేది శుక్రవారం ఒడిబాల బియ్యంతో అమ్మవార్లను గద్దెపైకి తీసుకురావడం మరుసటి రోజు వన ప్రవేశం చేయించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మినీ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వన దేవతలైన సమ్మక్క సారలమ్మల కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. జాతర పూజారి దురిశెట్టి సమ్మయ్య, సమ్మక్క నాగరాజు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనాన్ని ప్రోత్సహించడం చట్టరిత్య నేరం

చెన్నారావుపేట, జనవరి 30, (ప్రభాతవార్త)



అంటరాని తనాన్ని ఎలాంటి వ్యక్తులైనా ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కాని ప్రోత్సహించడం చట్టరిత్య నేరమని డిప్యూటీ తహసీల్దార్ మధుసుదన్ అన్నారు. పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ ఎస్సీ కాలనీలో సోమవారం గ్రామ సర్పంచ్ మంద జయ జనార్ధన్, అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. అంటరానితనం నిర్మూళన తక్షణ కర్తవ్యం అంటూ జరిగిన సదస్సులో డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ ఇలాంటి వాటిని సమాజం నుండి పూర్తిగా నిర్మూలించాలన్నారు. నాటి అనాగరిక సమాజంలో ఇలాంటి సంఘీక దురాచారాలు అభివృద్ధిని అడ్డుకుంటాయన్నారు. అంతేగాక కాలనీల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ముఖ్యంగా పౌర హక్కులు, చట్టాలపై మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. కాగా భూమి లేని నిరుపేదలక మూడు ఎకరాలు, అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, దళిత బంధు కాలనీల అభివృద్ధికి సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుర్తి విజయ్‌కుమార్, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర, హెచ్‌డబ్ల్యూవో మధురిమ, ఎంపిటిసి రమణాబాయి. మండల కమిటీ అధ్యక్షురాలు కళ్యాని వైద్యాధికారిని సరోజన ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంజుల, ఉపసర్పంచ్ విజయ్‌కుమార్, పాఠశాల హెచ్ఎం రమేష్, ఆర్ఐ స్వామి, ఎఇవో రఘు తదితరులు పాల్గొన్నారు.

## గురిజాలలో సీసీ రోడ్డు ప్రారంభం

నర్సంపేట, జనవరి 30, (ప్రభాతవార్త)

మండలంలోని గురిజాల గ్రామంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో 10లక్షల రూపాయలతో సీసీ రోడ్డును మంజూరి ఇప్పించగా అట్టి పనులను సోమవారం సర్పంచ్ మమత సదానందం గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంచిక హరీష్, పంచాయతీకార్యదర్శి రాజమౌళి, ఆర్ఎస్ఎస్ చైర్మన్ అన్న రాజమల్లు, మాజీ సొసైటి చైర్మన్ గడ్డం నర్సింగం, గౌరవ వార్డు సభ్యులు ఆముదాల రమేష్, ముదురు కోమల- రమేష్, నర్ర విజయ్ నర్సింహరాములు, సామల కోటిలింగం, ఇతర నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి

నల్లబెల్లి, జనవరి 30, (ప్రభాతవార్త)

లైసెన్స్ కలిగిన ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించి జాగ్రత్తగా, సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని స్థానిక ఎస్ఐ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ రంగనాథ్ ఆదేశానుసారం రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం సోమవారం మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపినా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపినా వారిపై ఉన్నతాధికారుల ఆదేశానుసారం జరిమాన విధించడంతో పాటు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు లేనిదే రాజ్యం లేదు..

**-దేశానికి వెన్నుముక్క రైతు..**
**-కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్**



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు అధ్యక్షతనలో ఏర్పాటు చేసిన కిసాన్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సమితి అధికారానికి రావడానికి మొదటి హామీ ఇచ్చింది. 24 గంటల కరెంటు ఇస్తాం అని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చి 8 ఏళ్ళ కాలం అవుతున్న సకాలంలో కూడా కరెంటు లేకపోవడం దుర్మార్గమని, 24 గంటల కరెంటు కాదు కదా..! కనీసం ఆరేడు గంటల కరెంటు కూడా లేకపోవడంపై రైతన్నలు పడుతున్న కష్టం ప్రభుత్వానికి కనబడడం లేదు రైతులకు ఇచ్చిన హామీ కరెంట్‌ని దృష్టిలో పెట్టుకోని అన్నదాతలు వరి దాలువ సాగు చేస్తున్న తరుణంలో కరెంటు అందకా నాటు వేసిన తరుణంలోనే పొలాలు ఎండిపోతున్నాయి. మిర్చి పొలంలో తడులందక మిర్చి కూడా పాడయ్యే పరిస్థితి ఉంది, ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రెగ్యులర్‌గా 9 గంటల కరెంట్ ఇచ్చేవారు. రుణమాఫీ చేశారు. ఇందిర జలప్రద పథకాలు అలానే రైతులకు ఎరువు బస్తాల మీద సబ్సిడీ కూడా ఇచ్చేవారు. మధ్యతరగతి వారు వ్యవసాయం చేయాలంటే కష్టంగా మారే పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని రైతులకు న్యాయం చేసే విధంగా కరెంటు ఇవ్వకపోతే సబ్‌స్టేషన్‌లో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముట్టడిస్తాం అని డిమాండ్ చేస్తూ రైతులు పండించే అన్ని పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించే విధంగా రైతులకు చేయూత నివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అలానే తెరాస ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలి, ఎకకాలంలో రైతు రుణమాఫీ చేయాలి, అని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మండల అధ్యక్షులు జయరాంరెడ్డి, జంపాల ప్రభాకర్ కిసాన్ కాంగ్రెస్ జిలాన కోశాధికారి, నునేటి శ్యామన కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిసాన్ జిల్లా కార్యదర్శి ఆగు రమేష్, బీసీ సెల్ జిల్ల ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, మండల ఉపాధ్యక్షులు తుడి భగవాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కొంకతి సాంబశివరావు, అయ్యోరి యనయ్య, మైపా లలాయ్య, కాటబోయిన నరసింహారావు, ములుగు మండల కిసాన్ అధ్యక్షులు వాకాటి రామకృష్ణారెడ్డి, ఏటూరునాగారం కిసాన్ మండల అధ్యక్షులు రామయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లికొండ యాదగిరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిడైతుల, రమణక్కపేట సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్, మంగపేట మీడియా ఇంచార్జ్ కర్రీ నాగేంద్రబాబు, కిసాన్ కాంగ్రెస్ అన్ని గ్రామాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండలం జిల్లా సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

# ఉపాధ్యాయులు లేక విద్యార్థుల అవస్థలు

**ఎఎంఒకు వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ**

**ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :**
మంగపేట మండలంలోని రమణక్కపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరిపడా ఉపాధ్యాయులు లేక ఇబ్బందిపడుతున్నారని ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి ఆధ్వర్యంలో డీఈఓ కార్యాల యంలో సోమవారం ఏఎంఓ బద్ధం సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రమణక్కపేట పాఠశాలలో 90 మంది విద్యార్థులు ఉన్నారని, ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, అందులో ఒకరు ప్రధానో పాధ్యాయులని కావడంతో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు బోధన చేయలేక పోతున్నారని అన్నారు. అలాగే రాజుపేట జడీహెచ్ఎస్ పాఠశాలలో ఇంగ్లీషు ఉపాధ్యాయుడు లేక బోధ న జరగడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి ఉపాధ్యాయులను నియమిం చాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మోరె లక్ష్మణ్, నరేష్, సతీష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీనియారిటీని సరిచేయాలని ఉపాధ్యాయుల వినతి

**వినతి పత్రం ఇచ్చిన ఓదెల వేణుగోపాల్, కంచు ప్రభాకర్**

**ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :**
సీనియారిటీ లిస్టులో తమకంటే జూనియర్స్ ముందున్నారని, వెంటనే అధికారులు స ్పందించి సవరించాలని కోరుతూ ములుగు మండలం రహీంనగర్ తండాలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు కంచు ప్రభాకర్, వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఓదెల వేణుగోపాల్ సోమవారం డీఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. స్కూల్ అసిస్టెంట్ గణితంలో అన్‌ట్రైన్డు టీచర్ వెంకటలక్ష్మీ ఎస్‌జిటీగా 2001 లో ఈమె పేరు లేదని, ఈమె ర్యాంకు 60 గా సీనియారిటీ లిస్టులో సూచించారని కంచు ప్రభాకర్ పేర్కొన్నారు. అలాగే బయాలజీ సైన్స్‌లో అర్హత లేని అన్‌ట్రైనుడు టీచర్స్ తనకంటే ముందున్నారని, వెంటనే సరిచేయాలని ఓదెలు వేణుగోపాల్ ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. అధికారులు స్పందించి వెంటనే జరిగిన తప్పును సవరించి తమకు న్యాయం చేయాలని వారు వేర్వేరుగా సమర్పించిన వినతి పత్రాల్లో



# నర్సాపూర్ పీఏసీఎస్‌లో ప్రత్యేక మహాజన సభ



**వెంకటాపూర్, జనవరి 30, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలోని నరా ్సపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సోమవారం చైర్మన్ మాడ్గుల రమేష్ అధ్యక్షతన సోమవారం ప్రత్యేక మహాజన సభ జరిగింది. పీఏసీఎస్ మాజీ చైర్మన్ కేశవాపూర్ లో గోదాం నిరా ్మణం కోసం అనుమ తులు లేకుండానే తప్పుడు పత్రాలతో సుమారు రూ. 44 లక్షల నిధులు కాజేశారనే ఆరోప ణలతో పీఏసీఎస్ డైరెక్టర్లు ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కమీషనర్ రఘునందన్ రావు 51 ఎంక్వైరీ లో భాగంగా డీసీఓకు పూర్తిస్థాయి విచారణ చేయాల్సిందిగా గతంలో ఆదేశిం చారు. డిపార్ట్‌మెంట్ ఆడిటర్ రాజ శేఖర్ ఆధ్వర్యంలో రైతులకు విష యాన్ని తెలియజేశారు. తెలంగాణ సివిల్ సప్లై ఆక్ట్ ప్రకారం పూర్తి స్థాయి ఎంక్వైరీ అనంతరం రికవరీ చేపట్టాలని 61 (1) ఆక్ట్ ప్రకారం మరోసారి డిసిఓ ఆదేశాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న రైతులు అక్రమంగా కాజేసిన సొమ్మును రికవరీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు కావటి మల్లయ్య, సాంబశివ రెడ్డి, రాజయ్య, అనిత, రమణారెడ్డి, ఇందిర, ఓదెలు, తిరుపతి, సుధాకర్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు వరం



**ములుగు రూరల్ ప్రభాతవార్త:**
సోమవారం రోజున కొత్తూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ కమిటీ అధ్యక్షుడు తక్కల్లాపెల్లి రామారావు ఆధ్వర్యంలో లబ్దిదారులు మెడిశెట్టి లక్ష్మి, కొమురయ్య రూ. 27వేలు, సోమ వీరన్న రూ. 44వేలు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మాసిపెద్ది సత్యనారాయణరావు, గ్రామ సర్పంచ్ సోమా పారిజాతం, వెంకటస్వామి, కోరే రాజు, అప్పని రాంబాబు, మేడ ఎల్లారెడ్డి, మెడ చిన్న సమ్మిరెడ్డి, అక్కల రామచంద్రు, గౌడ శ్రీను, ఇండ్ల అశోక్, చిమ్మ ఇలుకొమురు, గుడెల్లి లింగయ్య, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు లేక తీవ్ర ఇబ్బందుల్లో పేద మధ్యతరగతి విద్యార్థులు: ఎస్ఎఫ్ఐ

**ములుగు జిల్లా ప్రభాతవార్త:**
విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయంలో బద్దం సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ.. మంగపేట మండలంలోని రాజుపేట, రమణక్కపేట ప్రభుత్వ పాఠశాలలో 90 మంది విద్యార్థులుపైగా ఉంటారు. కానీ అక్కడ ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటారు. ఒక ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఉండటం వలన ఒక్కరూ ఒకటో తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ఒక్క ఉపాధ్యాయులు చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారు అదేవిధంగా రాజుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాలలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు లేక ఇంతవరక ఇంగ్లీష్ బోధన జరగలేదు అనానరు. పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని వారు ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. లేని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దషల వారి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మోర్ లక్ష్మణ్, నరేష్, సతీష్, రాకేష్ పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :**
ములుగు జిలా ్ల నూతన ఎస్పీగా విధుల్లో చేరిన గౌస్ ఆలయం ను ములుగు ఎంపీపీ భర్త, ములుగు బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్ ఎస్పీ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీని ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ములుగు జిల్లా కు నూతన ఎస్పీగా నియామకం కావడంపట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. 2017 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన గౌస్ ఆలం ఏటూరునాగారం ఏఎస్పీగా, ములుగు జిల్లా ఓఎస్‌డిగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించారని ఆయన తెలిపారు. తిరిగి ఇదే జిల్లాకు నూతన ఎస్పీగా నియామకం కావడం జిల్లా ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో తమవంతు సహకారం అందిస్తామని గండ్రకోట సుధీర్ తెలిపారు.

# మహిళా సంఘాలు, శ్రీనిధి అధికారులు పంచాయతీ

### శ్రీనిధి లోన్స్ గోల్‌మాల్ కథనానికి స్పందన



**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :**
మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శ్రీనిధి లోన్స్‌లో గోల్‌మాల్ జరిగిందని మహిళా సంఘాలు, శ్రీనిధి అధికారులు పంచాయతీ పెట్టిన వైనం ఆదివారం లక్ష్మీపురం గ్రామంలో జరిగింది. గత కొన్ని నెలల నుండి శ్రీనిధి లోన్‌లు కట్టిన వాళ్ళకే తెలియకుండా పొదుపు డబ్బులు కట్ కావడం, ఆన్‌లైన్‌లో ఒకరకంగా, ఆఫ్‌లైన్‌లో మరొకరకంగా నగదు బదిలీలు చూపెట్టడంతో అసలు విషయం బయటపడింది. దీనిపై ప్రభాతవార్త దినపత్రికలో ప్రచురితమైంది. వార్త దినపత్రికలో వచ్చిన వార్తకు జిల్లా అధికారులు వెంటనే స్పందించి సోమవారం శ్రీనిధి లోన్స్ అవకతవకలు జరిగినవని గ్రామస్తులకు చెప్పారు. లక్షల్లో స్వాహా చేసిన వారు వచ్చే నెల 25 లోపు జమ చేయిస్తామని పేర్కొన్నారు.ఈ వార్త ను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను పరిష్కరించేలా చేసిన ప్రభాతవార్త దినపత్రికకు మహిళ సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం విజయభారతి, ఫైనాన్స్ డిఆర్డీఏ, రీజనల్ మేనేజర్ అనిల్, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ మహేష్, ఏపీఎం కమలాకర్, సీబీవోఏ సులోచన, మహిళా సంఘాలు, రైతులు పాల్గొన్నారు.


శ్రీనిధి లోన్స్
గోల్‌మాల్..?
2 లో..
అధికారులు, సిబ్బంది కుమ్మకైన వైనం, లక్షల్లో స్వాహా
లబోదిబోమంటున్న మహిళా సంఘాలు
మహిళా సంఘాలకే తెలియకుండా డబ్బులు కట్ చేసిన వైనం
సీఏని తొలగించాలని మహిళా సంఘాల ఆందోళన
వివరాలు అడిగిన జర్నలిస్టులపై చిందులు వేసిన శ్రీనిధి అధికారులు
కన్నాయిగూడెం ప్రభాతవార్త
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో శ్రీనిధి లోన్స్‌లో గోల్‌మాల్ జరిగిందని మహిళా సంఘాలు, శ్రీనిధి అధికారులు పంచాయతీ పెట్టిన వైనం ఆదివారం లక్ష్మీపురం గ్రామంలో జరిగింది. గత కొన్ని నెలల నుంచి శ్రీనిధి లోన్లు కట్టిన వాళ్ళకే తెలియకుండా పొదుపు డబ్బులు కట్ కావడం, ఆన్లైన్‌లో ఒకరకంగా ఆఫ్‌లైన్‌లో ఒకరకంగా నగదు బదిలీలు చూపెట్టడంతో అసలు విషయం బయట పడిందని మహిళా సంఘాలు ఆరోపించారు.

# ప్రజావాణి ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందించాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలపరిష్కారం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఆర్జీలు చేసుకున్న ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని, శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎడి సర్వేల్యాండ్3, డిస్టిక్ సివిల్‌సప్లయ్ 1, డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్‌మెంట్ నాలుగు, ఎస్సీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఐదు, హ్యాండ్లూమ్స్ ఒకటి, మున్సిపల్, ఒకటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ ఒకటి, జిల్లా వ్యాప్తంగా రెవెన్యూశాఖకు సంబంధించినవి 39కాగా, మొత్తం 55దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులను పరిశీలించి వారికి సూచనలు, పరిష్కారంకోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశామని, వెంటనే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. అంతకుముందు ప్రభుత్వ ఆదేశానుసారం మరణించిన స్వతంత్ర సమరయోధుల ఆత్మలకు శాంతికలగాలని జిల్లా అధికారులతో కలిసి రెండునిముషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీపీవో వసంత, సీపీవో ఇస్మాయిల్, వినోద్‌కుమార్, డీసీవో కిరణ్‌కుమార్, డీఎస్‌వో రోజారాణి, ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ వేణుమాధవ్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ డాక్టర్ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రజిత, డీఎం సివిల్‌సప్లయ్ సంధ్యారాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి జిల్లాలోని అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్‌లో ఆగని దోపిడి..

### 12క్వింటాళ్ల ధాన్యం కోత
### రైతుకు చేసే న్యాయం ఇదేనా..?
### కార్యాలయం ఎదుట రైతు ఆందోళన



**మల్హర్‌రావు, జనవరి 30, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన వరి ధాన్యం దోపిడి పర్వం యధేచ్ఛగా సాగుతోంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట విక్రయిస్తే అడ్డగోలుగా ధాన్యం కోతలతో రైతులను నిలువునా దోచుకుంటున్నారని సోమవారం పిఏసిఎస్ కార్యాలయం ముందు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని కిషన్‌రావుపల్లికి చెందిన రైతు పర్శవేని సంపత్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో 218ధాన్యం బస్తాలకు కాంట పెట్టగా 28బస్తాల ధాన్యం బస్తాలకు 12క్వింటాళ్ల ధాన్యం కోత విధించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాల్ ధాన్యానికి తరుగు పేరుతో మూడు కిలోల చొప్పున కోత విధించడమే కాకుండా అదనంగా మిల్లర్లతో కుమ్మక్కై ట్రక్ షీట్లలో అదనపు దోపిడికి గురి చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రక్ షీట్లలో మిల్లర్లు కోత విధించినట్లు సెంటర్ నిర్వాహకులు ఘరానా మోసానికి తెరలేపినట్లు రైతు ఆరోపించాడు. సొసైటీలో జరుగుతున్న రైతుల గోసపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

# లెపర్సీ వ్యాధి గ్రస్తులను గుర్తించాలి..



### జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్

**రేగొండ, జనవరి 30, ప్రభాతవార్త**
లెపర్సీ వ్యాధి గ్రస్తులను గుర్తించి ప్రతి ఒక్కరిని ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి డా.ధనసరి శ్రీరామ్ అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో లెపర్సీ వ్యాధి గ్రస్తులను ప్రతి ఒక్కరిని గుర్తించి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. వ్యాధిగ్రస్తుల లక్షణాలు చర్మంపై స్పర్శలేని రాగి చర్మంపై మచ్చలున్న వారిని పరీక్ష చేయించుకొని చికిత్స పొందే విధంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు బాధ్యత తీసుకొని గుర్తించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ అశ్విని, రేగొండ ప్రాథమిక వైద్యాధికారిణీ డా.హిమబిందు, ప్రమోట్ మొబైల్ ఆఫీసర్ మల్లయ్య, భిక్షపతి, లింగయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అవార్డు దరఖాస్తుల పరిశీలన



**నల్లబెల్లి, జనవరి 30, ప్రభాతవార్త**
జాతీయ పంచాయతీ అవార్డు దరఖాస్తులను, సౌకర్యాలను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సాహితి మిత్ర సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని రాంపూర్, నారక్కపేట నందిగామ గ్రామాలకు సంబందించిన దరఖాస్తులను సౌకర్యాలను ఆమె పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. నల్లబెల్లి మండలం నుండి జాతీయ పంచాయతీ అవార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న విషయంపై ఈ పరిశీలన కార్యక్రమం చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. రాంపూర్ గ్రామంలోని సౌకర్యాలను పరిశీలించిన ఆమె సర్పంచ్ చింతపట్ల సురేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి : పీవో అంకిత్

### ఫారెస్టు అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
### పీవోకు వినతిపత్రం అందజేసిన తుడుం దెబ్బ నాయకులు



**ఏటూర్‌నాగారం,జనవరి 29, ప్రభాతవార్త:**
స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనులు మా సమస్యలుపలు పరిష్కరించాలంటూ ఐటీడీఏ ప్రాజెక్టు అంకిత్‌కు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం పీవో మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుం దెబ్బ)అధ్యక్షులు పులిసె బాలకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు తాడ్వాయి మండల కేంద్రంలో ఈనెల 27న సారలమ్మ గుడిని కూల్చివేసిన ఫారెస్టు అధికారులు రేంజర్, ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవోలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని వినిపత్రం అందజేశారు. అలాగే తాడ్వాయి మండల కేంద్రంలో సమ్మక్క, సారలమ్మ స్టేడియం కోసం 5 ఎకరాల స్థలం కేటాయించాలని కోరారు. అనంతరం తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రె సిడెంట్ మైపతి అరుణ్ కుమార్, ఎట్టి ప్రకాష్ దొరల అధ్వర్యంలో మార్చిలో జరగనున్న 6వ గొట్టు గోత్రం కారు కొండ సడలమ్మ వేల్పు జాతరకు మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ వినతిపత్రం అందజేశారు. వెంటాపురం ప్రభుత్వ ఆస్పత్రి నందు ఎంఎన్‌వో - 2 పోస్టు ఖాళీగా ఉన్నందున ఈ పోస్టును ఇప్పించాలని కోరుతూ దొడ్డా రాంబాబు వినతిపత్రం అందజేశారు. ములుగు జిల్లా, జవహర్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో సీసీ రోడ్లు మంజూరు చేయాలంటూ సర్పంచ్ శనిగరపు రమ రమేష్ వినతిపత్రం అందజేశారు. కొడిశాల గ్రామానికి చెందిన మంకిడి వెంకటలక్ష్మీ తన భర్త పేరు మీద ఉన్న ఆర్ఎఫ్ఆర్ హక్కు పత్రం తన పేర మార్చాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డిప్యూటీ డైరెక్టర్ పోచం, పీహెచ్‌వో రమణ, ఆర్‌సీవో ఏవి. రాజ్యలక్ష్మీ, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆదరణ దేవదేవుని ఆశిస్సులతో సమానం

**వేలేరు ప్రభాతవార్త జనవరి 30:**
కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నింటి తిరుపతి ఆధ్వర్యంలో జనగాం జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఇంచార్జి సంగపురం ఆంధిర ఆదేశాల మేరకు వేలేరు మండల కేంద్రంలో భారత్ జోడో యాత్ర విజయవంతంగా ముగిసిన సంధర్బంగా రాహుల్ గాంధీ పేరు మీద అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఫిబ్రవరి నుండి జరగభోయే హాథసే భాథ్ అభియాన్ కార్యక్రమం కూడా విజయంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలేరు ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, వార్డు సభ్యులు అత్తెన రాజేందర్, శాలపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కూరపాటి శంకర్, యూత్ అధ్యక్షుడు అక్క ప్రశాంత్, శివ, ప్రశాంత్, తదితరులు పాల్గోన్నారు.

# ప్రజావాణిలో వినతుల వెల్లువ

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర ప్రజల నుంచి పలు సమస్యలపై నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర ప్రజల నుంచి పలు సమస్యలపై వినతులు రికార్డు స్థాయిలో వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా కమిషనర్ ప్రావీణ్య, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 65 ఫిర్యాదులు రాగా విభాగాల వారీగా ప్రజల నుంచి స్వీకరించిన వినతుల వివరాల ప్రకారం ఇంజనీరింగ్ విభాగం 20, టౌన్ ప్లానింగ్ విభాగం 31, పన్నుల విభాగం 7, ప్రజారోగ్య, శానిటేషన్ విభాగం 4, నీటి సరఫరా విభాగం 3గా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, ఎస్ఈ కృష్ణా రావు, సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమీషనర్లు అనిసుర్ రషీద్, జోనా శ్రీనివాస్ రెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వివిధ విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ క్లబ్ సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు కార్యక్రమం



**ఖిల్లా వరంగల్, జనవరి 30, ప్రభాతవార్త:** రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఫోర్టురోడ్‌లోని రోటరీ క్లబ్ నందు అధ్యక్షులు దీకొండ నర్సింహారావు అధ్యక్షతన సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు కార్యక్రమం సోమవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, మున్సిపాలిటీ, హెల్త్, పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్, కళారంగం, హార్టికల్చర్, హెల్త్ అండ్ శానిటేషన్, యోగ, సేవారంగం, వెటర్నరీ, ఇంజనీరింగ్ తదితర రంగాలలో వృత్తి నైపుణ్యం కనబర్చిన 16 మంది ఉత్తమ అధికారులను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అలాగే అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా అడక్స్ ఇండియా ర్యాండో న్యూర్స్ వారు నిర్వహించిన సైక్లింగ్ 40 గంటలలో పూర్తి చేసిన రోటరీ క్లబ్ సభ్యుడైన కొండూరు శివప్రసాద్‌ను గూడూరు ఎంపిడివో ఐతే. రోజారాణి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమంత రెడ్డి, డా॥ శరత్‌బాబు, రామగిరి రవీందర్, అసిస్టెంట్ గవర్నర్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనంతుల కుమారస్వామి, కోశాధికారి గాదె ఎల్లరాజు, ఒకేషనల్ అవార్డ్సు చైర్మన్ భూపతి కనకయ్య, క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2నుండి వైఎస్ షర్మిలరెడ్డి పాదయాత్ర



**ఐనవోలు, జనవరి 30, ప్రభాతవార్త**

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వ వ్యవస్థాపకురాలు వైఎస్ షర్మిలరెడ్డి ప్రజాప్రస్థానం పాదయాత్ర ఫిబ్రవరి 2వ తేదీ నుండి పున ప్రారంభం అవుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా అమరేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గతంలో బిఆర్ఎస్ నాయకులు కుట్రపూరితంగా అడ్డుకున్న ప్రాంతం నుండి మళ్లీ పాదయాత్రను పున ప్రారంభిస్తామన్నారు. నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం శంకరమ్మ తండా నుంచి పాదయాత్ర మొదలై 3వ తేదీన వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలంలోకి ప్రవేశిస్తుందన్నారు. ప్రజాప్రస్థానం పాదయాత్ర ద్వారా వైఎస్ షర్మిలరెడ్డి ప్రభుత్వ పాలన తీరును ఎండగడుతూ ప్రజలకు భరోసా కల్పిస్తున్న తరుణంలో వారిని అడ్డుకున్నారని విమర్శించారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు నాడెం శాంతికుమార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న వైఎస్ షర్మిలరెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీకి ప్రజలు పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు ప్రజాప్రస్థానం పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పాదయాత్రకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో దోపతి సుదర్శన్‌రెడ్డి, మహ్మద్ యాకుబ్, సుధాకర్, అనిల్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఈగ శ్రీను పార్థివదేహానికి నివాళులర్పించిన ఎర్రబెల్లి



**పోచమ్మమైదాన్, జనవరి 30, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్‌లోని గిర్మాజీపేటకు చెందిన ఈగ శ్రీనివాస్ సోమవారం ఆకస్మికంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఈగ శ్రీనివాస్‌నివాసానికి వెళ్లి ఆయన పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈగ రాజు, ముఖ్య నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర బ్రహ్మోత్సవాల ఆదాయం కోటి రూపాయలు



**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 30:**

హన్మకొండ జిల్లా కొత్తకొండ లో సంక్రాంతి పర్వదినం సందర్భంగా జరిగిన కొత్తకొండ వీరభద్ర బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి ఆదాయం కోటి రూపాయలు వచ్చిందని ఆలయ ఈవో కిషన్‌రావు తెలిపారు. హుండీల ద్వారా 30లక్షల 24వేల 410 రూపాయలు, జాతర టికెట్ల ద్వారా 32వేల 2వందల 55రూపాయలు, వేలం ద్వారా 36లక్షల20వేల 1వంద పదహారు రూపాయలు మొత్తం జాతర ఆదాయం 1 కోటి 1 లక్ష 76వేల 7వందల 82రూపాయలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ దేవాదాయ ఇన్స్‌పెక్టర్ సంజీవ రెడ్డి, ఆలయ అభివృద్ది కమిటీ చైర్మన్ కుమార స్వామి, యూనియన్ బ్యాంక్ కొత్తకొండ మేనేజర్ లక్ష్మీనారాయణ, క్యాషియర్ ఎల్ రాజేశ్, ఎస్సై సంపత్, కానిస్టేబుల్ సూర్య ప్రకాశ్, హోంగార్డ్ శ్రీనివాస్, ఆలయ సిబ్బంది రామకృష్ణారావు, సంజీవ రావు, మల్లారెడ్డి సందీప్ శ్రీధర్ రాజు, శ్రీనివాస సేవా సమితి 63మంది సభ్యులు, సరస్వతి కొత్తకొండ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.


## సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కమీషనర్‌కు వినతి



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ పెద్దమ్మగడ్డ మూడు నాలుగు డివిజన్లలోని ఎస్సారెస్పీ కెనాల్ నీరు రోడ్లుపై ప్రవహిస్తున్నందున రోడ్లు మరమ్మత్తులకే సీపీఎం పార్టీ నార్త్ కమిటీ కార్యదర్శి గాదె రమేష్ ఆధ్వర్యంలో వరంగల్ మున్సిపల్ కమిషనర్ పి. ప్రావీణ్యకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నగరంలోని పెద్దమ్మగడ్డ కాకతీయ కెనాల్ అవతల ములుగు రోడ్ నుంచి ట్రైబల్ వెల్ఫేర్ కాలేజ్ జ్యోతి బసనగర్ ఫేస్ టు కు వెళ్లు రోడ్డుపై ఎస్సారెస్పీ కెనాల్ నీళ్ళు ప్రవహిస్తున్నందువల్ల రోడ్డు అంతా బురదమయం గుంతలుగా ఏర్పడి కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా రోడ్డు మొత్తం బురదమయమై రాత్రి వేళలో కాలేజీ విద్యార్థులు, కాలనీ వాసులకు అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లాలంటే కనీసం అంబులెన్స్ కూడా రోడ్డు దాటలేని పరిస్థితి నెలకొందని, అస్తవ్యస్తంగా మారిన రోడ్డు పరిస్థితిని ప్రజా ప్రతినిధులు ఎవరుపట్టించుకోకపోవడం దౌర్భాగ్యమని ఇప్పటికైనా వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టి కెనాల్ నీళ్ళు పైప్‌లైన్ ద్వారా బయటికి పంపే ఏర్పాటు చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ నార్త్ కమిటీ కార్యదర్శి గాదె రమేష్, వెల్దండి భాస్కర్, క్రాంత్ స్వప్న, రజిత, మానస, అభిరామ్ రాజ్, రాజేష్ గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులపై పోరాటం




**పోచమ్మమైదాన్, జనవరి 30, ప్రభాతవార్త**

ఆర్‌యుపీపీ టీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కక్కెర్ల రమేష్ ఎల్‌పేటీ నరేష్, పీఈటీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు నరసింహాచార్యులకు 2023 షెడ్యూల్ నందు పదోన్నతులు ఇవ్వనందుకు గాను నిరసన తెలుపుతూ 9, 10 తరగతులు బోధన నిలిపివేస్తూ సహాయనిరాకరకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వరంగల్ జిల్లాలోని పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులందరూ ఫిబ్రవరి 01 నుంచి రాష్ట్ర పండితులు పీఈటీ జేఏసీ పిలుపు మేరకు తమ ఉన్నత పాఠశాలల్లో పై తరగతులను బహిష్కరించి ఉద్యమానికి సహకరించాలని ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

## జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పాలాభిషేకం

వైశ్యన్యూస్ ఎడిటర్ వెనిశెట్టి నటరాజశేఖర్

**కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 30:**

జాతిపిత మహాత్మ గాంధీ 75వ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆర్య వైశ్య సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వైశ్యన్యూస్ ఎడిటర్ వెనిశెట్టి నటరాజశేఖర్ ముఖ్య అతిధిగా పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ గాంధీ అహింసా సిద్ధాంతాన్ని ఆచరిస్తూ రవి అస్తమించని బ్రిటీష్ ప్రభుత్వాన్ని గడగడ లాడించిన రాజకీయ రాజనీతి పరుడని అన్నారు. అహింసతో జీవితంలో ఎన్ని లక్ష్యాలనైనా చేదించవచ్చని నిరూపించిన మహనీయుడు మహాత్మ గాంధీ అని అన్నారు. ఆయన లాంటి దేశ భక్తున్ని ప్రతి విషయంలో స్మరించుకోవడం పాఠ్య పుస్తకాల్లో ఆయన జీవిత చరిత్ర బోధించడం దేశ ఉన్నతికి గర్వకారణం అని దేశంకోసం ఆయన జీవితాన్ని దార పోసాడని భారత దేశ యువత మహాత్ముడు చూపిన మార్గంలో నడవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొనిశెట్టి మునిందర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు వెనిశెట్టి పున్నం చందర్, నాయకులు నూక వీరభద్రయ్య, వెనిశెట్టి శివ కుమార్, నంగునూరి సాగర్ బాబు, వెనిశెట్టి విజయ్ కుమార్, భూపతి శివశంకర్, సింగిరికొండ యుగంధర్, మాడిశెట్టి రమేశ్, దొంతుల నాగేశ్వర్‌రావు, రఘురాం, సంపత్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



# కంటివెలుగు శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే రాజయ్య

**చిల్పూర్, జనవరి30 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం, లింగంపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటుచేసిన రెండవ విడత కంటివెలుగు శిబిరంను జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా కంటివెలుగు శిబిరాలలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని ఎమ్మెల్యే సందర్శించి పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో స్థానిక సర్పంచ్ ఎదునూరి రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెలే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణరాష్ట్రంలో ఏ ఒక్కరు కంటిచూపు సమస్యతో బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణలో భాగంగా కేసీఆర్ కంటివెలుగు కార్యక్రమాన్ని తీసుకరావడం జరిగిందని తెలిపారు. దేశంలో ఏ



రాష్ట్రంలో కూడా ఇంతపెద్ద కంటిపరీక్షల కార్యక్రమాన్ని ఇప్పటివరకు నిర్వహించలేదని, కేవలం ఒక తెలంగాణలోనే కంటివెలుగు కార్యక్రమం ద్వారా ఒక పెద్ద కంటి పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యవృత్తిలో పనిచేసే మనందరికి హ్యూమానిటి అండ్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఉండాలని సూచించారు. కరోనా కష్టకాలంలో వైద్యవృత్తిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేశారని, ఆశ వర్కర్ల సేవలను కొనియాడారు. మానవ సేవే మాధవసేవ అంటే మానవుడికి సేవచేస్తే అది మాధవుడికి చేసినట్లుగానే భావించాలని తెలిపారు. సెలవుదినాలలో తప్ప ప్రతీ వర్కింగ్‌డేలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కంటివెలుగు క్యాంపు కొనసాగించబడుతుందన్నారు. గ్రామంలోని పద్దెనిమిది సంవత్సరాలు పైబడిన వారందరు కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కంటి పరీక్షలు చేసే కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఏదునూరి రవీందర్, ఎంపీటీసీ కంకటి రవీందర్, ఉపసర్పంచ్ కంకటి రాజన్న, ఎస్ఎంసీ చైఊర్మన్ శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి ఆర్థిక సహాయం

**జనగామ రూరల్, జనవరి30 ప్రభాతవార్త :**



జనగామ మండలం వెంకిర్యాల గ్రామంలో కీర్తి సిద్దులు ప్రమాదవశాత్తు చెట్టుపైనుంచి పడి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదివారం సిద్దులు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈసందర్భంగా వెంటనే రూ.20వేల ఆర్థికసాయాన్ని ప్రకటించారు. మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్‌లోని నిమన్స ఆస్పత్రిలో సంబంధిత వైద్యులతో మాట్లాడారు. సోమవారం ఉదయం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గ్రామనాయకుల ద్వారా రూ.20వేల సహాయాన్ని పంపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు లింగాల నర్సి రెడ్డి, ఉల్లెంగుల వైకుంఠం, వెంకిర్యాలీ ఎంపీటీసీ కొమ్మరాజుల సాలమ్మ, అంజయ్య, కళ్లె ఉప్పలయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు మద్దెల ప్రసాద్, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతికుమార్, కొమనమరాజుల పర్శరాములు, కళ్లె ఐలయ్య, ఈర్ల లక్ష్మణ్, బర్హ్మ ఉప్పలస్వామి, యూత్ కాంగ్రెస్‌నాయకుడు కళ్లెరాజేందర్, తేలువెంకటేశ్, గొల్లపల్లి భిక్షపతి, పోచయ్య పాల్గొన్నారు.

## కబరిస్తాన్ భూములను కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు

**జనగామ రూరల్, జనవరి30 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలో సర్వే నంబర్ 482, 483నంబర్లలో 2.14గుంటల ముస్లింల వక్ఫ్‌బోర్డు కబరిస్తాన్ (శ్మశానవాటిక) కలదని, దీనికి చుట్టు ఎలాంటి రక్షణ లేకపోవడంతో ఆక్రమణకు గురవుతుందని, సర్వే హద్దులు చూపించి కబరిస్తాన్ భూములను కాపాడాలని సోమవారం పెంబర్తి మజీద్ అధ్యక్షులు మహ్మద్ ఇబ్రహీం జనగామ జామియా మజీద్ వక్ఫ్‌బోర్డు సదర్ మసి ఉర్ రహమాన్ జాకీర్ పటేల్ సామాజిక సేవకులు ముస్లిం మైనార్టీ నాయకులు మహ్మద్ యాకుబ్‌పాషా పెంబర్తి మజీద్ కమిటీ సభ్యులతో కలిసి జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో దరఖాస్తు చేసినట్లు తెలిపారు. అనంతరం త్వరగా పెంబర్తి కబరిస్తాన్ భూమిని సర్వే చేయించి హద్దులు చూపించాలని, రాష్ట్ర ప్రభుత్వం వైకుంఠధామాలను ఎలాగైతే అభివృద్ధి చేస్తున్నారో అదేతరహాలో ముస్లిం కబరిస్తాన్‌లో సర్వేచేయించి చుట్టు గోడ నిర్మాణ పనులు చేపట్టి అభివృద్ధి చేయాలన్నారు.కార్యక్రమంలో సామాజిక సేవలకు మహ్మద్ యాకుబ్‌పాషా, ఇస్మాయిల్, జహీర్, ఖలీల్, జాంగిర్, హైమద్, సలీం, తహీర్ మజీద్‌మౌలానా పాల్గొన్నారు.

## బాలకొమురయ్య మృతిపట్ల ఎమ్మెల్యే నివాళులు

**చిల్పూర్, జనవరి30 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం మల్కాపురం గ్రామంలో గ్రామానికిచెందిన నాగారపు బాలకొమురయ్య మరణించినందున ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య బాలకొమురయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందించి తన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు రమేష్‌నాయక్, మండలపార్టీ కోఆర్డినేటర్ రంజిత్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి

### -ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**బచ్చన్నపేట, జనవరి30 ప్రభాతవార్త :**



మారుమూల చిన్నగ్రామాలను సైతం గ్రామపంచాయతీలుగా మార్చడంతోపాటుగా నూతన పంచాయతీ భవనాలను ఏర్పాటు చేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దకిందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని గోపాల్‌నగర్, బోనకొల్లూరు గ్రామాలలో రూ.20లక్షల నిధుల చొప్పున నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలకు గాను సర్పంచ్‌లు మధుప్రసాద్, అయిలమల్లుల అధ్యక్షతన కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ పల్లె, గ్రామాల అభివృద్ధియే ప్రధాన ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ పల్లెలను పట్టణ కేంద్రాలవలే తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిచే విధంగా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. అందుకు సంబంధించిన నిధులను మంజూరు చేస్తూ గ్రామాలను దేశస్థాయిలో మొదటిస్థానంలో నిలిచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు ఓర్వలేక చేతకాని దద్దమ్మలుగా సన్నాసులుగా ప్రతిపక్ష పార్టీలు లేనిపోని విమర్శలు మొదలు పెట్టారన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతుసమన్వయ సమితి కన్వీనర్ రమణారెడ్డి, జడ్పీవైస్‌చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మీ అంజయ్య, ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య,గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సర్పంచ్‌లు మధుప్రసాద్, ఐలమల్లు, నరెడ్ల బాల్‌రెడ్డి, ఖలీలాబేగం ఆజామ్, నాయకులు ముసిని రాజుగౌడ్, కోనేటిస్వామి, శ్రీనివాస్‌రెడినడ, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సిద్దిరాంరెడ్డి, ఉపసర్పంచ్ ఎల్లయ్య, శ్రీనివాస్, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.


## సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**బచ్చన్నపేట, జనవరి30 ప్రభాతవార్త :**

మండలంలోని కొడ్వటూరు సిద్దులగుట్ట సిద్దేశ్వరస్వామి దేవస్థానం దేవాలయం నందు జరిగే బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండగా నిర్వహించాలని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణం వద్ద బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్దులగుట్టలో ఈనెల 16నుంచి 19వరకు జరిగే మహాశివరాత్రి జాతర శివకల్యాణం ఉత్సవాలకు గాను అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి దాతల సహాయం ఎంతో అవసరమని ఇందుకు ప్రతీ ఒక్కరు కృషి అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుసమితి అధ్యక్షులు రమణారెడ్డి, జడ్పీవైస్‌చైర్మన్ భాగ్యలక్ష్మీ అంజయ్య, ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, మండలపార్టీ అధ్యక్షులు చంద్రారెడినడ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, నాయకులు దూడల కనకయ్య, షబ్బీర్ అహ్మద్, ఆలయ ఈవో చందం వంశీ, అర్చకుడు ఓం నమఃశివాయ, జడ్పీవైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగనయలక్ష్మీ అంజయ్య, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి క్రిష్ణంరాజు, కొడ్వటూరు గ్రామసర్పంచ్ గంగం సతీష్‌రెడినడ, ప్రధాన పూజారి ఓం నమఃశివాయ, సదాశివుడు, మహాశివుడు, సంఘమేశ్వర్, జూనియర్ అధికారి చల్ల రాజేందర్‌రెడ్డి, భానురెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆగివున్న బస్సును ఢీకొట్టిన మరో ఆర్టీసీ బస్సు

**రఘునాథపల్లి, జనవరి30 ప్రభాతవార్త :**



ఆగివున్న బస్సును మరో ఆర్టీసీ బస్సు వెనుకనుంచి ఢీకొట్టడంతో పలువురికి గాయాలైన సంఘటన సోమవారం మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హన్మకొండ నుంచి జనగామకు బయలుదేరి రఘునాథపల్లి మండలకేంద్రానికి చేరుకున్న క్రమంలో మార్గమధ్యంలో చర్చి వద్ద సర్వీసు రోడ్డుపై కొందరుస్థానికులు బస్సు నిలిపారు. దీంతో ప్రయాణీకులు ఆగివున్న బస్సును ఎక్కే క్రమంలో హన్మకొండ డిపోకు చెందిన హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సు వెనుకనుంచి స్పీడ్‌గా వెళ్లి ఢీకొట్టింది. దీంతో బస్సు అద్దాలు మొత్తం పగిలిపోగా జనగామ డిపో బస్సులో ప్రయాణిస్తున్న వృద్దురాలుతోపాటు విద్యార్థికి తీవ్రగాయాలు కాగా, మరో ఇద్దరు ప్రయాణీకులకు స్వల్పగాయాలు అయ్యాయి. వెంటనే వారిని స్థానికుల సహాయంతో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈసంఘటనతో కొంతసేపు ట్రాపిక్‌కు ఇబ్బందులు ఏర్పడగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను పునరుద్ధరించి కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**చిల్పూర్, జనవరి30 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని పల్లెప్రకృతివనం దగ్గరలోగల వరలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో చిల్పూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజ్ అధ్యక్షత వహించగా, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై 108మంది లబ్ధిదారులకు చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సరిత బాలరాజు, మండలపార్టీ అధ్యక్షుడు మాలోతు రమేష్‌నాయక్, సోషల్‌మీడియా ఇన్‌చార్జి రంగురమేష్, హరీష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వినియోగదారులు గ్యాస్‌ను ఆదాచేసుకోవాలి

**పాలకుర్తి, జనవరి30 ప్రభాతవార్త :**

వినియోగదారులు గ్యాస్‌ను ఆదాచేసుకోవాలని పాలకుర్తి శ్రీ షణ్ముఖ ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ ప్రొ.బుర్ర కుమార్ తెలిపారు. సోమవారం మండలకేంద్రంలో ఉన్నతపాఠశాలలో సేఫ్టీ క్లినిక్ గ్యాస్ వినియోగంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు వృధా చేయకుండా ఆదా చేయాలని సూచించారు. గ్యాస్ లీక్ కాకుండా రెగ్యులేటర్‌ను ఆఫ్ చేసుకోవాలని అత్యవసర పరిస్థితిలో గ్యాస్ లీక్ అయినచో 1906కు ఫోన్‌చేస్తే ఆపదనుంచి కాపాడేందుకు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు గ్యాస్ వినియోగంపట్ల అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శోభారాణి, ఉపాధ్యాయులు, ఉప్పలయ్య, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు బుర్ర అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# కాటారం వార్త

# గాంధీజీ ఆశయ సాధన కోసం పాటుపడాలి

**-ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు**

*కాటారం, జనవరి 30, ప్రభాతవార్త*

జాతీపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, యంపిటీసీలు జాడీ మహేశ్వరి-రమేష్, మహేష్ రవీందర్ రావు, మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య, శంకరాంపల్లి, కొత్తపల్లి సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, ఆజ్మీర రఘురాం నాయక్, ఇజిఎస్ ఏపిఓ ఎన్.వెంకన్న, మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రవి శంకర్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**-ఆర్యవైశ్య సంఘం, అవోపా ఆధ్వర్యంలో...**

జాతీపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం, అవోపా ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు, అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అవోపా రాష్ట్ర కార్యదర్శి, కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, బచ్చు ప్రకాష్, చంద విజయ భాస్కర్, అల్లాడి శ్రీనివాస్, అవోపా కాటారం కోశాధికారి దారం నగేష్ కుమార్, పడకంటి ప్రకాష్, అల్లాడి ఓం ప్రకాష్, పల్లెపాటి ప్రకాష్, వంశీ యాంసాని వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం కాటారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, వైస్ ఎంపిపి తీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు మహేష్ రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, శంకరాంపల్లి, కొత్తపల్లి సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, అజ్మీర రఘురాం నాయక్, కొత్తపల్లి ఎంపిటీసీ రూప-ఓంసింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు కొట్టె ప్రభాకర్, చీమల రాజు, మంత్రి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి విద్యార్థుల విరాళం

*మల్హర్‌రావు, జనవరి 30, ప్రభాతవార్త*



వయసులో చిన్నవారే అయినా పెద్ద మనసు చాటుకున్నారు. మండలకేంద్రంలోని శ్రీ సాయివాణీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు. మంచిర్యాల పట్టణంలోని అనాథ వృద్ధాశ్రమానికి పాఠశాల విద్యార్థులు తమవంతుగా విరాళంగా రూ.8,116లను పాఠశాల కరస్పాండెంట్ వీరమనేని సంపత్ రావు చేతుల మీదుగా ఆశ్రమ నిర్వాహకులైన జాయింట్ సెక్రటరీ వసాఉకు అందజేశారు. ఈసందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు విద్యార్థులను మెడల్స్‌తో సత్కరించారు.

## మృతుని కుటుంబానికి సునీల్ రెడ్డి పరామర్శ

*మహాముత్తారం, జనవరి 30, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లి గ్రామంలో అట్టెం దేవేందర్ అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం దశదిన కర్మ కార్యక్రమానికి బీజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈపరామర్శలో వారితో పాటు బిజెపి నియోజకవర్గ నాయకులు ప్రబారి అనిల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు పిలుమరి సంపత్, మండల ఇంచార్జ్ దుర్గం తిరుపతి తదితరులు ఉన్నారు.

## హనుమాన్ ఆలయంలో కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు

*మహాముత్తారం, జనవరి 30, ప్రభాతవార్త*



మండలంలోని బోర్లగూడెంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పూజలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత్రికేయున్ని పరామర్శించిన చల్ల నారాయణ రెడ్డి

*కాటారం, జనవరి 30, ప్రభాతవార్త*

హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మంథనికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కొమురోజు మారుతిని సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి సిబ్బందికి తెలియజేసినట్లు తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ యువజన నాయకులు తెలంగాణ వెంకటేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి జక్కు రాకేష్ పరామర్శ

*కాటారం, జనవరి 30, ప్రభాతవార్త*




కాటారం మండలకేంద్రంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో గౌరోజు శంకరయ్య ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్ సోమవారం పరామర్శించారు. ఈసందర్భంగా మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో వారితో పాటు బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్రా చారి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగోర్ల వెంకటస్వామి, సీనియర్ నాయకులు మందల లక్ష్మారెడ్డి, చీమల వంశీ, చకినాల రాజయ్య, నాయకులు దుర్కి కుమార్, తిరుపతి, మానెం రాజబాపు, కొర్రాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుల నియామకం

*కాటారం, జనవరి 30, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులుగా ముక్తి తిరుపతి పటేల్, చకినాల రాజయ్యలను నియమించినట్లు తెలిపారు. ఈమేరకు నియామకపు పత్రాన్ని వారికి బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్రా చారి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగోర్ల వెంకటస్వామి, సీనియర్ నాయకులు మందల లక్ష్మారెడ్డి, చీమల వంశీ, చకినాల రాజయ్య, నాయకులు దుర్కి కుమార్, తిరుపతి, మానెం రాజబాపు, కొర్రాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## గారెపల్లి హనుమాన్ ఆలయంలో కాంగ్రెస్ నాయకులు పూజలు

*కాటారం, జనవరి 30, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ చేపట్టిన కన్యాకుమారి-కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, రాబోయే కాలంలో రాహుల్‌గాంధీ భావి భారత ప్రధాని కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, వైస్ ఎంపిపి తీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు మహేష్ రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, శంకరాంపల్లి, కొత్తపల్లి సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, అజ్మీర రఘురాం నాయక్, కొత్తపల్లి ఎంపిటీసీ రూప-ఓంసింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు కొట్టె ప్రభాకర్, చీమల రాజు, మంత్రి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో జామా మసీదులో ప్రత్యేక పూజలు

*కాటారం, జనవరి 30, ప్రభాతవార్త*

రాహుల్ గాంధీ చేపట్టిన కన్యాకుమారి-కాశ్మీర్ భారత్ జోడో యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల జామ మసీదులో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాబోయే కాలంలో రాహుల్ గాంధీ భావి భారత ప్రధాని కావాలని ప్రార్థనలు చేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్, మజీద్, ఇమామ్, మిర్జా సిద్దిక్, ఎస్‌కే బాజీ యాకుబ్, ఖలీల్, ఇస్మాయిల్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్లలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

*మల్హర్‌రావు, జనవరి 30, ప్రభాతవార్త*

మండలకేంద్రమైన తాడిచర్లలో మహాత్మా గాంధీజీ వర్ధంతి వేడుకలను వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాల సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపిడిఓ నరసింహామూర్తి, పంచాయతీ కార్యదర్శి శంకర్, వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు కుడుపు అశోక్, వెంకటేశ్వర్లు, ఎల్లూరి శ్రీనివాస్, బెజగం సతీష్, రేపాల హరీష్, ఒల్లాల రమేష్, హరిప్రసాద్, యంసాని రవిచంద్ర, కృష్ణమూర్తి, వీరయ్య, మణిసాయి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులు

భూపాలపల్లి, జనవరి 30, ప్రభాతవార్త

దేశంలోని మోది ప్రభుత్వం, తెలంగాణలోని సీఎం కేసిఆర్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా 5వ రోజు భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని వద్ద నిర్విహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను వివరించారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి ఇతర నాయకులతో కలసి గండ్ర సత్యనారాయణరావు కాంగ్రేస్ పార్టీ జండాను ఆవిష్కరించారు. న్యూ సుభాస్‌కాలనీలోని చర్చీలో ప్రార్ధనలు చేశారు. అనంతరం సుభాస్‌కాలనీ, రాంనగర్, యండి క్వార్టర్స్, కాకతీయకాలనీలలో యాత్ర నిర్వహించారు. ఈ యాత్ర సందర్భంగా కాలనీలలో కాంగ్రేస్ పార్టీ జండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ చల్లూరి మదు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, నాయకులు బుర్ర కోమురయ్య, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పృద్వీ, అయిలవేని రమేష్, చుంచుల మహేష్, దూడపాక శంకర్, పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్, తోట సంతోష్, రామినేని రవీందర్, వేణుగోపాల్, రఘుపతిరెడ్డి, ఉడుత మహేందర్, నగునూరి రజనీకాంత్, పాల్గోన్నారు.



## ప్రజావాణీలో వచ్చిన వినతులను పరిష్కరించాలి

భూపాలపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు, వాటిని సత్వరమే పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను సంబందిత అధికారులు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలొ వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

## పోడు భూముల పట్టాల పంపిణీకి సన్నద్ధం చేయాలి

భూపాలపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



పోడు భూముల పట్టాలను అర్హులకు పంపిణీ ఫిబ్రవరి నెలలో జరిగేలా అధికారులు సన్నద్ధం చేయాలని రాష్ట్ర మహిళా, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మంత్రులు సత్యవతి రాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర స్థాయి అధికారులతో కలసి జిల్లా కలెక్టర్‌లతో కంటి వెలుగు, మన ఊరు మన బడి, పోడు భూములు, ఆయిల్ ఫామ్, టీచర్‌ల బదిలీ, జీవో 58, 59లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, డిఎఫ్ఓ లావణ్య, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీరాం తదితర అధికారులు పాల్గోన్నారు.

## నిరుపేదలకు పట్టాలు ఇచ్చే వరకు పోరాటం

భూపాలపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇండ్ల స్థలాల కోసం చేపట్టిన ఆందోళన కార్యక్రమాలకు తమ పార్టీ అండగా ఉంటుందని, వారికి పట్టాలు ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ వెల్లడించారు. సోమవారం పట్టణంలో గుడిసె వాసులు చేపట్టిన ఆందోళనకు మద్దతు ప్రకటించిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయటం లేదని, దళితులకు, పేద మద్య తరగతి వర్గాలకు నివేశన స్థలాలలను అందజేయటం లేదని అరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టణంలో పేదల కోసం డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి ఏళ్లు గడుస్తున్నా నేటి వరకు వాటిని పంపిణీ చేయకుండా జాప్యం చేస్తుందని, దీంతో నిర్మాణాలు శిధిలం అవుతున్నాయని అన్నారు. పంపిణీ విషయంలో అధికార ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పలుమార్లు డబుల్ బెడ్ రూం ఇండ్లను అందజేస్తామని ప్రకటనలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైన పేదలకు పట్టాలు ఇవ్వటంతో పాటు డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు స్నేహలత, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షురాలు బూడిద లావణ్య, జిల్లా కార్యదర్శి మారేపల్లి మదునమ్మ , నాయకులు సరిత, రోజారాణి, నిర్మల, రవలి, మహేష్, శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లపై నిరసన జ్వాలలు

భూపాలపల్లి, జనవరి 30, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలో గత కొన్ని ఏళ్ల క్రితం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పేదలకు కేటాయించకుండా జాప్యం చేస్తున్నారంటూ ఆరోపిస్తూ సోమవారం మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ఆద్వర్యంలో వందలాది మంది నిరుపేదలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్దకు ర్యాలీగా వెళుతున్న క్రమంలో భూపాలపల్లి సీఐ రాజిరెడ్డి ఆద్వర్యంలో పోలీసులు అడ్డుకొని నిరసన ర్యాలీ చేపట్టిన వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం పోలీస్‌స్టేసన్‌లో సైతం ఆకునూరి మురళి ఆద్వర్యంలో పేదలు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో ఆకునూరి మురళి మాట్లాడుతూ తాను కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో జిల్లా కేంద్రంలో 960 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించగా నేటి వరకు అట్టి ఇండ్లను పేదలకు ఎందుకు కేటాయించటం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో సుమారు 2500 మంది పేదలు కిరాయి ఇండ్లలో నివాసం ఉంటుండగా వారి కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి ఏండ్లు గడుస్తున్నా ఎందుకు కేటాయించటం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉందని, కేటాయింపు విషయంలో ఎందుకు జాప్యం చేస్తున్నారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో భూపాలపల్లి తహసీల్దార్ ఎండి ఇక్బాల్ నిరసన చేస్తున్న వారి వద్దకు వచ్చి ఆకునూరి మురళికి కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడించటం జరిగింది. త్వరలో డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయిస్తామని హామీ ఇవ్వటంతో ఆకునూరి మురళి ఆద్వర్యంలో పేదలు నిరసన ముగించారు.

# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## సీపీఐ ఆద్వర్యంలో గాంధీ వర్ధంతి

భూపాలపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆద్వర్యంలో మహాత్మాగాంధీ 75వ వర్ధంతిని పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం రావాలని, హిందూ ముస్లీం, క్రిస్టియన్‌లు కలసి మెలసి జీవించాలని కులమతాల వ్యత్యాసం లేకుండా భారతీయులంతా ఒక్కటేనని భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ల శాంతికుమార్, కొరిమి సుగుణ, సోత్కు ప్రవీణ్, కుదుదుల వెంకటేష్, మాతంగి రాంచందర్, కే సతీష్‌కుమార్ పాల్గోన్నారు.

## గుడిసె వాసుల పోరాటానికి మద్దతు

భూపాలపల్లిరూరల్, జనవరి 30, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గుడిసె వాసులు చేపట్టిన పోరాటానికి మద్దతు ఇస్తున్నట్లు వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ వెల్లడించారు. సోమవారం గుడిసె వాసులు చేపట్టిన నిర్మాణాల వద్ద వారిని కలసి నిరుపేదలైన వారికి తెలంగాణ ప్రభుత్వం నివేశన స్థలాలను అందజేయాలని డిమాండ్ చేశారు. నిరుపేదలు అనేక మంది ఇండ్ల స్థలాలు లేక ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించుకోవటం కోసం ఆందోళన చేస్తున్నప్పటికి పాలక ప్రభుత్వం, అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిలువ నీడలేకుండా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ యంత్రాంగం ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలని, వారు చేపట్టిన ఆందోళన కార్యక్రమంకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని వెల్లడించారు నాయకులు కస్తూరి రమేష్, మదుకర్‌రెడ్డి, కుమారస్వామి, రాజు, రమేష్, శ్రీనివాస్, రాజు పాల్గోన్నారు.

## ప్రజాదివస్‌లో వినతుల స్వీకరణ

భూపాలపల్లి, జనవరి 30, ప్రభాతవార్త

ప్రజల పిర్యాదులను సత్వరమే విచారణ చేపట్టి న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 15 పిర్యాదులను స్వీకరించిన ఎస్పీ సంబందిత అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. శాంతిభద్రతలకు సంబందించిన సమస్యల పరిష్కారంకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఈ సందర్భంగా వెల్లడించారు.



# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి

*మహబూబాబాద్, ప్రభాతవార్త:*
జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



అహింసా, సత్యాగ్రహాలే తన ఆయుధాలుగా చేసుకుని కులమతాలకు అతీతంగా తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ అధికారులకు ఎదురెళ్లి దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు నాయకులు గద్దె రవి, మార్నేని వెంకన్న, రావుల రవిచందర్ రెడ్డి, సత్యనారాయణ రావు, వెంకన్న, ఉపేందర్, మందుల రఘు, పాల్గొన్నారు.

## ఆదర్శ మూర్తి మహాత్మా గాంధీ

*మరిపెడ, జనవరి 30, ప్రభాతవార్త:*
నేటి కాలంలోని యువతీ యువకులకు మహాత్మా గాంధీ ఆదర్శమూర్తిగా నిలిచారని వాసవి క్లబ్ అధ్యక్షులు వుప్పల రాంబాబు అన్నారు. సోమవారం తహశీల్దారు కార్యాలయ ఆవరణలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు.



అనంతరం వారు మాట్లాడుతూ యువకులు చెడు మార్గాలను విడచి మంచి మార్గంలో పయనించాలన్నారు. మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వెంకన్న, శ్రీనివాస్, సురేష్, నాగేశ్వరరావు, జానకిరాములు, ప్రసాద్, వెంకన్న, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రాధమిక వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

## గాంధీ అడుగు జాడల్లో నడవాలి

*మహబూబాబాద్ రూరల్ ప్రభాతవార్త:*
ప్రజలు మహాత్మా గాంధీ అడుగు జాడల్లో నడిచినప్పుడే ఆయనకు అందించే నిజమైన నివాళి అని మండల వైస్ ఎంపీపి యల్ది మల్లయ్య గౌడ్ అన్నారు. అమనగల్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో గాంధీ వర్ధంతిని నిర్వహించారు. అ అహింస ద్వారా ఆనాడు గాంధీజి దేశానికి స్వాతంత్ర్యం సాధించారని, ప్రజలందరూ హింసకు దూరంగా ఉంటూ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. కుష్టువ్యాధి నిర్మూలన కోసం పాటుపడదామని వైద్యసిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉపేందర్,



ప్రాధమిక వైద్యారోగ్య సూపర్వైజర్ నాగబ్రహ్మాచారి, ఏఎన్ఎంలు లత, విజయ, శ్రీలత, ఆశా కార్యకర్తలు ఉపేంద్ర, యాకమ్మ, శారద, చిన్ని, అంగన్వాడీ టీచర్లు సక్కుభాయమ్మ, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

# అదనపు డిపాజిట్ విద్యుత్ బిల్లులను రద్దు చేయాలి

*నెహ్రూసెంటర్, ప్రభాతవార్త:*
అదనపు డిపాజిట్ విద్యుత్ బిల్లులను రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు బైపాస్ విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర ధర్నా నిర్వహించిన అనంతరం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె బాబన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్నలు మాట్లాడుతూ అదనపు డిపాజిట్ బిల్లుల వలన సామాన్య ప్రజలకు



మోయలేని భారం పడుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం దళిత గిరిజనులకు 100 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయడం లేదన్నారు. అదేవిధంగా రైతాంగానికి ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లను పెట్టాలని యోచిస్తుంది. దీనివలన రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ డివిజన్ నాయకులు ఎస్కె తాజ్ పాషా, ఐఎఫ్‌టియు నాయకులు తెల్లబోయిన లక్ష్మయ్య, ఎండి జబ్బర్, కొలిపాక ఐలయ్య, మామిడి వెంకన్న, కృష్ణ, యాకాంబ్రం, ఎండి కవిత, వేణు, ముత్తయ్య, సునీత, మంగమ్మ, రజియా, దర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోతురాజు ధారు శిల్పం దాతలకు ఘన సన్మానం

*మహబూబాబాద్, ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రంలోని గ్రామ దేవత బొడ్రాయి పున: ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా పోతురాజు ధారు శిల్పం ఇచ్చిన దాతలను జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ 100 సంవత్సరాల తర్వాత జిల్లా కేంద్రంలో బొడ్రాయి పున:ప్రతిష్టాపన చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య ఘట్టమైన దారు శిల్పం ఏర్పాటు చేయడానికి జిల్లా కేంద్రానికి చెందిన వీరంటి అబ్బయ్య చారి జయలక్ష్మి, ప్రశాంత్ అరుణ, వెంకటేష్ కళ్యాణి దంపతులు గుండాల అడవుల నుండి పాలకొడిశె కర్రను తెప్పించి పోతురాజు శిల్పాన్ని వారే స్వయంగా తయారుచేసి నిర్వహణ కమిటీకి అందించడం కోసం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరంటి కుటుంబానికి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. అదేవిధంగా విశ్రాంత ఉపాధ్యాయులు వివిధ ధార్మిక కార్యక్రమాల దాత బొల్లోజు రత్నమాచారి, సత్యవతి దంపతులు విగ్రహ ప్రతిష్టాపన కొరకు 50 వేల రూపాయలు విరాళంగా సమర్పించిన సందర్భంగా ఆ



దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండోజు ఉపేంద్రాచారి, పమ్మి సనాతనాచారి, తేలుకుంట్ల ఉపేంద్రాచారి, ఆరుద్ర వెంకటేశ్వర్లు, అర్రోజు వెంకన్న, గుండోజు సుబ్రహ్మణ్యం, సుదర్శన్, పమ్మి చిన్న, సత్యనారాయణ, వీరంటి ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులు కంటి పరీక్షలు చేయించుకోవాలి

## - అదనపు ఎస్పీ చెన్నయ్య

*మహబూబాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:*
నిత్యం ప్రజల రక్షణ కొరకు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులతో పాటు వారి కుటుంబ సభ్యులు కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలను చేయించుకోవాలని అదనపు ఎస్పీ చెన్నయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంటివెలుగు శిభిరంలో కంటి పరీక్షలను చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని సర్వులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌డిఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఆర్ఐలు నర్సయ్య, లాలుబాబు, సురేష్, పూర్ణచందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి



*మహబూబాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:*
అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనులలో జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలను పాటించి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ ఎండి ఫరీద్, రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, ఆర్టీసీ డిపో మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులకు ఎన్నారైల సాయం



*మహబూబాబాద్ రూరల్, జనవరి 30, ప్రభాతవార్త:*
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మెరుగైన సౌకర్యాల కోసం దాతలు ముందుకొచ్చి సహకారం అందించాలని ప్రభుత్వోన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వి. స్నేహలత అన్నారు. సోమవారం మండలంలోని మాధవాపురం ప్రభుత్వోన్నత పాఠశాల అభివృద్ధికి పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు సంక బద్రీనారాయణ, కుమారుడు సంక సిద్ధాంత్, కోడలు నవ్య (ఎన్నారైలు) మొదటి వివాహ వార్షికోత్సవం సందర్భంగా నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ నూకల వెంకన్న, ఉపాధ్యాయులు సుజాత, భాగ్య, దుర్గయ్య, నాగరాణి, శేఖర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంపదను అంబానీ, అందానీలకు దోచిపెడుతున్న బిజెపి



*మహబూబాబాద్ రూరల్, జనవరి 30, ప్రభాతవార్త:*
దేశ సంపదను మోడీ ప్రభుత్వం అంబానీ, అందానీలకు ధారాదత్తం చేస్తుందని అందుకే దేశ సమైక్యత కోసం కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టటం జరిగిందని కాంగ్రెస్ నాయకులు ఘనపురం అంజయ్య అన్నారు. సోమవారం మండలంలోని రెడ్యాల గ్రామంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర విజయవంతం అయిన సందర్భంగా సీతారామ లక్ష్మణ సమేత ఆలయంలో గ్రామస్తులతో కలిసి పూజలు నిర్వహించారు. రాహుల్ గాంధీ సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుండి భారత్ జోడో యాత్ర ప్రారంభించడం జరిగిందని, దేశ ప్రజల సమస్యలను దగ్గరుండి తెలుసుకుంటూ మతం ముసుగులో విద్వేషాలను రెచ్చగొట్టే పాలకుల వైఖరిని ఎండగట్టడం జరిగిందని తెలిపారు. ఈ యాత్ర కాశ్మీరులో ముగియడం జరిగిందని, రాష్ట్రంలో ప్రజా సమస్యలను పక్కన పెట్టి రాజకీయాలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేశెట్టి మల్లయ్య, సత్తిరెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్, ఒగ్గు సోమయ్య, స్వర్ణలత, అంబాల శివకుమార్, రాంశెట్టి వీరేందర్, మల్లయ్య, దయాకర్, నరేష్, సుమన్ పాల్గొన్నారు. గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

నెల్లికుదురు, జనవరి 30, ప్రభాతవార్త



కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్ర ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో భారతదేశ ప్రజలను ఏకం చేయడం కోసం, సమస్యలను వినడమే లక్ష్యంగా యాత్ర చేపట్టారన్నారు. సెప్టెంబర్ 7, 2022న ప్రారంభమైన యాత్ర నేటితో 3570 కిలోమీటర్లు 5 నెలల్లో 12రాష్ట్రాల గుండా దిగ్విజయంగా నిర్వహించడం గర్వించతగ్గ విషయం అన్నారు. దేశంకోసం ప్రాణాలను అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలను ఈ సందర్భంగా గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, పులి వెంకన్న, పులి నర్సయ్య, పులి శ్రీనివాస్, సట్ల యాకయ్య, ఎచ్ రవి, గడ్డం అరుణ్‌కుమార్, ఆకుల కోంరెల్లి, ఎచ్ మల్లేష్, మద్ది రాజేష్, ఆకుల నర్సయ్య, వరిపెల్లి యాకయ్య, ఆవుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### దంతాలపల్లిలో...

భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గుగులోతు భట్టు నాయక్ జెండా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర పాదయాత్ర చేసినందున ముగింపు సభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 6 నుండి భద్రాచలం నుండి పాదయాత్ర చేస్తున్నందున ప్రతి ఒక్క కార్యకర్త పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జాన్ పాషా, ఎంపీటీసి యాకన్న, సతీష్, లింగారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### నర్సింహులపేటలో...



ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం చెందిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చందర్‌రెడ్డి ఆదేశాల మేరకు జోడో యాత్ర ముగింపు సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రామకృష్ణ, గ్రామపార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ, సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, గోపతండ ఉప సర్పంచ్ రాజేందర్ నాయక్, నాయకులు చిర్ర సతీష్‌గౌడ్, దసురు నాయక్, మల్లయ్య, ఏకె ఖాన్, వెంకన్న,అనిల్, రాంమూర్తి, క్రాంతి కుమార్, సత్యం తదితరులు పాల్గొన్నారు.




## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దంతాలపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



ద్విచక్ర వాహనంపై బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన పిడుగు ఉపేందర్ (26) అనే వ్యక్తి ఈ నెల 25న మండల కేంద్రానికి వస్తున్న క్రమంలో మణికంఠ హోటల్ వద్ద అదుపు తప్పి కింద పడగా వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడు పిడుగు ఉపేందర్ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జగదీష్ తెలిపారు.

## ఏటిఎం దొంగ అరెస్టు

దంతాలపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



ఇటీవల మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ తన ఏటిఎం ద్వారా డబ్బులను డ్రా చేయాలని ఒక వ్యక్తికి తన ఏటిఎం కార్డును ఇవ్వగా దానికి బదులుగా మరో ఏటిఎం కార్డు ఇచ్చి ఆ మహిళ ఏటిఎం కార్డు ద్వారా సుమారు ఒక లక్ష ఇరవై ఆరు వేల రూపాయలు డ్రా చేసిన సంఘటనం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఒక మహిళ ఏటిఎం కార్డు ద్వారా డబ్బులు విత్‌డ్రా చేద్దామని ఒక ఏటిఎం సెంటర్‌కు వెళ్లగా ఆమెకు ఎలా తీయాలో అర్థం కాకపోవడం వలన అక్కడే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పల్నాడు జిల్లా, నర్సారావుపేట మండలం, ప్రకాష్ నగర్ గ్రామానికి చెందిన తుమ్మల విజయ్ కుమార్ అనే వ్యక్తికి తన ఏటిఎం ఇచ్చి డబ్బులు విత్ డ్రా చేయమని అడుగగా అతను కొంత నగదును తీసి ఆమెకి ఇచ్చాడు. తదుపరి ఆమెకు సంబంధించిన ఏటిఎం కార్డుకు బదులుగా అతని వద్ద అదే కార్డు ఉండగా అది ఆమెకు ఇచ్చిన తదుపరి సదరు ఏటిఎం ద్వారా ఒక లక్ష ఇరవై ఆరువేల రూపాయలు డ్రా చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆ మహిళ గత పది రోజుల క్రితం అనుమానంతో ఆ వ్యక్తిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సోమవారం అనుమానాస్పదంగా మండల కేంద్రంలో తిరుగుతున్న ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు.

## రైతులకు 24 గంటల కరెంటు అమలు చేయాలి

దంతాలపల్లి, జనవరి 30, ప్రభాతవార్త




గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు వ్యవసాయం కోసం 24 గంటల ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు వివిధ కారణాలతో సకాలంలో కరెంటు ఇవ్వకపోవడంతో పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశా ధికారి ఆలకుంట్ల సాయిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగన్న, యాకయ్య, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీసెల్ జాయింట్ కార్యదర్శిగా ప్రణయ్

నెల్లికుదురు, జనవరి 30, ప్రభాతవార్త



టిపిసిసి రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కార్యదర్శిగా మండలంలోని రాజులకొత్తపెల్లి గ్రామానికి చెందిన తూళ్ళ ప్రణయ్‌ను నియమించినట్లు టిపిసిసి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సగారిగారి ప్రీతం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ప్రణయ్ మాట్లాడుతూ....తనను గుర్తించి తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రాధ,నెల్లికుదురు మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అదనపు కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలి

వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

వరంగల్ ప్రభాతవార్త జనవరి 30:

రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఎ.సి.డి కరెంటు అడిషనల్ కన్సెప్షన్ డిపాజిట్ చార్జీలను వెంటనే రద్దు చేయాలని బిజెపి వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం 32.33డివిజన్ల అధ్యక్షుల ఆద్వర్యంలో ఉర్సు కరీమాబాద్ కరెంటు కార్యాలయంలో ఎ.సి.డి చార్జీలను రద్దు చేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుసుమ సతీష్ బాబు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ రంగంలో 24గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నామని గొప్పలు చెప్పే కెసిఆర్ రైతులకు ఉచిత కరెంటు ఇవ్వక పోగా మీటరు మీద అదనపు చార్జీలు వసూలు చేస్తూ భారం మోపుతుందని అన్నారు. సంవత్సరం గడవక మందే ఎసిడి చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపిందని అక్రమంగా వసూలు చేస్తున్న చార్జీలను వెంటనే రద్దు చేయాలని హెచ్చరించారు. కెసిఆర్ నియంత పోకడతో వ్యవరించడంతోనే రాష్ట్రం అప్పుల పాలు అయ్యిందని ఇలాంటి ముఖ్య మంత్రిని వెంటనే గద్దె దంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, కనుకుంట్ల రంజిత్, ఒంటేరు ప్రసాద్, పుప్పాల శ్రీనివాస్, చిలువేరు రాజేందర్, స్థానిక ప్రజలు నాయకులు తదతరులు పాల్గొన్నారు.



## శ్యామ్‌కు సంక్రాంతి జాతీయ పురష్కార్

నెల్లికుదురు, జనవరి 30, ప్రభాతవార్త



కన్నతల్లి పౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి జాతీయ పుంస్కరాలు తొర్రూరు డివి జన్ కేంద్రంలో అందచేయగా, మండలం లోని నైనాల గ్రామానికి చెందిన దండంపెల్లి శ్యామ్ కుమార్‌కు జాతీయ పురస్కారాన్ని భక్త రామదాసు పదవ తరం వారసుడు కంచర్ల శ్రీనివాస్‌రావు, ప్రిన్సిపాల్ ఆయుర్వేధిక్ కాలేజీ డాక్టర్ రామరావు, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ నాగమణి తదితరుల ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు.

## క్రీడాకారుణికి రూ.28వేలు చేయూత

నెల్లికుదురు, జనవరి 30, ప్రభాతవార్త



మండల కేంద్రానికి డొనికెన రమేష్ దంపతుల కూమార్తె డొనికెన జిహ్నావి షూటింగ్ బాల్ గెమ్‌లో ఇంటర్నేషనల్‌కు ఎంపికైయ్యింది. నిరుపేద కుటుంబానికి చెందిన డొనికెన జిహ్నావి ఇంటర్నేషనల్ షూటింగ్‌బాల్ గెమ్‌లో పాల్గొనడానికి వెళ్ళేస్థితిలో లేక ఇబ్బందులు పడ్తుండటంతో విషయం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన జడ్ కెటగిరి ఫ్రెండ్స్ అసోసియేషన్ ముందకొచ్చి అసోసియేషన్ సభ్యుల చేతుల మీదుగా రూ. 28వేలను అందచేసి అర్ధికంగా ఆదుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పేద కుటుంబంలో పుట్టినా, అవేమీ అడ్డురావంటు పట్టుదలతో షూటింగ్‌బాల్ గెమ్‌లో ఇప్పటికే ఎన్నొ ఎన్నెన్నో మెడల్స్ సాధించిన క్రీడకారుని, నెల్లికుదురు మండలం నుండి అందులో నెల్లికుదురు గ్రామంనుండి త్వరలో జరుగబొయ్యే ఏషియన్ గేమ్స్‌లో భారతదేశం తరుపున పాల్గొంటున్నందుకు గర్వంగా ఉందన్నారు. క్రీడాకారుణిని ప్రోత్సహించడానికి జడ్‌కెటగిరి ఫ్రెండ్స్ అసోసియేషన్ తరుపున ఈ చిన్న ఆర్ధిక సహాయం చేశామన్నారు. మున్ముందు కూడ జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు మావంతు సహాయ సహాకారం ఉంటుందన్నారు.




# కాంగ్రెస్ విజయోత్సవం

**గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త**

దేశంలోని కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతంగా ముగించిన సంద ర్భంగా కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గూడూరులో సోమవారం విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పార్టీ జెండాను ఎగురవే సారు. ఈ విజయోత్సవంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, అమరేందర్‌రెడ్డి, వేం శ్రీనివాసరెడ్డి, బుడిగె సతీష్‌గౌడ్, బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎలమ ఒదల శ్రీను, ముత్యం రవి, తండా యాకాంబ్రం, విజయ్, యాకయ్య, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

**కేసముద్రంలో....**

కేసముద్రం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి పార్టీజెండాను ఎగుర వేసారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పి



ంచారు. దేశంలోని 12 రాష్ట్రాల్లో 145 రోజులు కొనసాగిన రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో దస్రునాయక్, అల్లం నాగేశ్వర్‌రావు, అయూబ్‌ఖాన్, బాలునాయక్, పొలెపాక నాగరాజు, దారావత్ బాలు, చిదురాల వసంతరావు, షెక్ ముజ్జు, గుగులోతు వెంకన్న, చిన్న వెంకన్న, శ్రీహరి, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం కంటివెలుగు



**కేసముద్రం, జనవరి 30, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పేదలపాలిటి వరమని, ఎందరి జీవితాల్లోనో ఇది వెలుగు నింపుతుందని మండలం లోని నారాయణపురం గ్రామ సర్పంచ్ లక్ష్మీపతి అన్నారు. గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఒక మహోన్నత లక్ష్యంతో సిఎం కెసిఆర్ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నా రని, పేదలకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి అద్దాలు పంపిణి చేయడమే కాకుండా అవసరమైన వారికి ఆపరేషన్లు కూడా చేస్తూ కంటి చూపును మెరుగు పరుస్తు న్నారన్నారు. ప్రజలు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్య కన్య, మాజీ సర్పంచ్ ఊకంటి సారంగరెడ్డి, వార్డు మెంబర్ కవితాఉమేష్, గ్రామ పెద్దలు నరసింహారెడ్డి, అమరేందం రెడ్డి, చుక్కారెడ్డి, వైద్యాధికారి శివకుమార్, జెపిఎస్ అనిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు అందించిన బిఆర్ఎస్ నాయకులు

**మంగపేట రూరల్, ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్, నియోజకవర్గ ఇంచార్జ్ కుసుమ జగదీష్ చొరవతో మంజూరు చేయించిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్‌ఎఫ్) చెక్కులను కమలాపురం గ్రామకమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగపేట మండల అధ్యక్షులు కదుముల లక్ష్మీనారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పచ్చ శేషగిరిరావు ముఖ్యఅతిధులుగా విచ్చేసి కమలాపురం గ్రామానికి చెందిన టి.ఐలయ్య తండ్రి వెంకటనర్సయ్యకు రూ.35,500, బి.పవన్ సాయి రూ.52,500లు మంజూరైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి సహాయనిధి తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు వరం అని, ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం పొందిం ఆర్థికంగా అప్పుల పాలైన వారిని



ఆదుకునే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకం పేద అభ్యున్నతికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షుడు కదుముల లక్ష్మీ నారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పచ్చ శేషగిరిరావు, పీఏసీఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి గుంజేటి రాజుయాదవ్, కమలాపురం గ్రామకమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరి చల్లగురుగుల తిరుపతి, మండల సోషల్‌మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, పార్టీ సీనియర్ నాయకులు పప్పు వెంకటరెడ్డి, వల్బోజు సత్యనారాయణచారి, కటికనేని దినాకర్, కోడం సత్యనారాయణ, గ్రామకమిటీ ప్రధాన కార్యదర్శి వీరగాని బాలకృష్ణ, కోశాధికారి పగడాల వెంకటరెడ్డి, యూత్ కమిటీ ఉపాధ్యక్షులు యాస నాగేందర్, తుక్కాని వంశీ, కమిటీ సభ్యులు విజయ్, వర్ధన్, వినయ్, శ్రీనివాస్, మధు, గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలు కొండూరి పద్మావతి, ఉపాధ్యక్షురాలు తుక్కాని భాగ్య, కమిటీ సభ్యురాలు కొమురం పద్మ, ఎస్సీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శి జాడి రవి, సంయుక్త కార్యదర్శి చుక్క రీసన్, ఎస్టీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొంది గోపాల్, పార్టీ నాయకులు టి.ఆర్, ప్రభాకర్, నర్రా వెంకన్న, ప్రసాద్, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ బీస్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

జర్నలిస్టులు తెల్లని పేపర్ మీద నల్లని అక్షరాలతో రాసి విష యాలను ప్రజలకు తెలి యజేస్తు న్నారు. ఇలాంటి ఎన్నో కార్యక్ర మంలలో పాల్గొంటూ ప్రజలకు, అధికారులకు, రాజకీయ నాయ కులు, కుల సంఘాల నాయకులు నిత్యం అందుబాటులో ఉండి వారి వంతు సహాయక సహకారాలు అందిస్తూ ఉంటున్నారు. జీతంలేని జవానుల్లాగా జీవిస్తున్న పత్రిక విలేకర్లకు అదే విధంగా ఎలక్ట్రానిక్ మీడియ విలేకర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వాలి. విలేకర్లు చేసిన సేవలు మర్చాలేనిని తప్పును తప్పుగా ఒప్పును ఒప్పుగాను ప్రజలకు ప్రతి నిత్యం తెలియజ ేస్తున్నారు. అదేవిధంగా అధికారు లకు, ప్రజలకు మధ్యవర్తులలాగా ఉంటు ఏ సమాచారం అయిన తెలియపరుస్తున్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలకు, కుల సంఘాలకు నిత్యమ్ అందుబాటులో ఉండి ఏ విషయం అయిన పత్రికల ద్వారా తెలుపుతున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క విలేకర్లకు ఇంటిస్థలాలు ఇవ్వాలని మంగపేట మాదిగా రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) మండల ఇన్చార్జి గుగ్గిళ్ల సురేష్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్పి) మండల కన్వీనర్ వెంపెల్లి మల్లేష్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలేకరులకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని, వారికి కేటాయించిన స్థలంలో మోడల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని రాష్ట్ర ప్రభుత్వాను డిమాండ్ చేశారు. ప్రతినిత్యం రాజకీయ పార్టీలు ఏ కార్యక్రమం చేసిన విలేకర్లు ప్రజ లకు తెలియజేస్తున్నారు. అలాంటి పత్రిక విలేకర్లకు కచ్చితంగా ఇంటి స్థలాలు ఇచ్చి మోడల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేస్తున్నారు. పత్రిక విలేకర్లకు ఎన్నో సంవత్స రాల నుండి పత్రిక విలేకర్లుగా కొనసాగుతున్న ప్రభుత్వాలు మారుతున్న కానీ ప్రభుత్వం నుండి విలేకర్లకు ఏమి



సహాయం అందడం లేదు తెలంగాణ ప్రభుత్వం విలేకర్లకు ఇచ్చిన హామీలను నెరవేచాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ మండలంలో ఉన్న రెవెన్యూ భూమిని మండల తహసిల్దార్ సర్వే చేపించి విలేకరులకు ఇంటిస్థలాలు వచ్చే విధంగా ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది.

## విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

**కేసముద్రం, జనవరి 30, ప్రభాతవార్త**




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని ఎఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి విజయసారథిరెడ్డి కోరారు. కేసముద్రంలోని ధర్మన్న భవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ఏఐఎస్ఎఫ్ నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో అగ్రభాగాన నిలిచిన ఏకైక విద్యార్థి సంఘంగా ఎఐఎస్ఎఫ్ ఘనతకెక్కిందన్నారు. కేంద్రంలోని బిజెపి పాలకులు ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తున్నారన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యను కార్పోరేటీకరణ, విద్యా కేంద్రీకరణ, కాషాయీకరణ చేయాలని చూస్తున్నారన్నారు. ఈ విద్యా విధానం వల్ల 90శాతం మంది విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందే హక్కును కోల్పోతారన్నారు. స్వదేశంలో విదేశీ విశ్వవిద్యాలయాలకు అనుమతినివ్వడమేమిటని దుయ్యబట్టారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యా రంగ సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు. విద్యా రంగాన్ని కాపాడలేని నిస్సహాయ స్థితిలో పాలకవర్గాలు ఉన్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎన్ఎ స్టాలిన్, సిపిఐ మండల కార్యదర్శి సొప్పరి శేఖర్, సంస్థ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్, సోమారపు సందీప్, రాకేష్, సాయి, శివ, రాజు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో హోమియో శిబిరం



**గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. తెలంగాణ ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో గూడూరు సిహెచ్‌సి ప్రాంగణంలో నిర్వహిస్తున్న హోమియో డిస్పెన్సరీ వారు గ్రామంలో పంచాయతి కార్యాలయ ప్రాంగణంలో ఈ శిబిరం నిర్వహించగా 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి హోమియో మందులు పంపిణి చేసారు. గ్రామ సర్పంచ్ పూనెం యాకయ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించగా వైద్యాధికారిణి రజిత, డిస్పెన్సరీ సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు.

## నేడు చల్వాయి స్కూల్‌లో ఎల్టా పోటీలు

**ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :**

గోవిందరావుపేట మండలంలోని చల్వాయి జడ్పీహెచ్ పాఠశాలలో ఈ నెల 31న ఇంగ్లీష్ ల్యాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మరియు తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్, భారతి ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎల్టా ములుగు జిల్లా అధ్యక్షులు బూత్కూరి శ్యాం సుందర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 7న మండల స్థాయిలో పోటీలు జరిగాయని, అందులో గెలుపొందిన వారికి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాషపట్ల భయాన్ని తొలగించేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో ఎంపికైన విద్యార్థులను రాష్ట్రస్థాయికి పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఫిబ్రవరిలో పోడు భూముల పట్టాల పంపిణీ

## రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్






ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: ఫిబ్రవరి నెలలో పోడు భూముల పట్టాలను అర్హులకు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో కంటివెలుగు, మన ఊరు మన బడి, పోడు భూములు, ఫామ్ ఆయిల్, టీచర్ల బదిలీలు, జీవో 58, 59లపై నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ పోడు భూముల సమస్యలకు సంబంధించి సీఎం కేసిఆర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, ఇప్పటికే క్షేత్ర స్థాయిలో వంద శాతం సర్వే, గ్రామ సభలు పూర్తి చేసామని అన్నారు. ఫిబ్రవరిలో పోడు భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమం సీఎం కేసిఆర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని దీని అవసరమైన చర్యలు అధికారులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

**కలెక్టర్ రాజీవ్‌గాంధీ మాట్లాడుతూ....**

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ జిల్లాలో టీచర్ల బదిలీలు పదోన్నతులకు సంబంధించి సినియార్టీ జాబితా, ఖాళీల, జాబితా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో వాసుచంద్ర పరకాల ఆర్డీవో రాము, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అల్లుల్‌హై, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల నుండి వారి సమస్యలకు సంబంధించిన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా దేశ రక్షణకై తమ ప్రాణాలను కోల్పోయినటువంటి అమర జవానులకు నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. అనంతరం గ్రీవెన్స్‌లో భాగంగా నర్సింహులపేట మండలానికి చెందిన కరాది నారాయణ రెడ్డి సర్వే నెం. 310లో గల వారి అమ్మగారి పేరున ఉన్న 5 ఎకరాల భూమికి పట్టాదారు పాస్ పుస్తకము ఇప్పించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన రైతులు పెద్దమ్మ పంపు ఏరియా, ఎస్సి కార్పోరేషన్ ఎల్లమ్మ కుంట పరిధి యందు గల భూములకు నీటి లభ్యత ఇచ్చే పెద్ద చెరువుకు హద్దులు ఏర్పరచి ఆయకట్టు కింద రైతులకు న్యాయం చేయాలని కోరారు. పట్టణానికి చెందిన జి. కృష్ణవేణి తను దివ్యాంగురాలినని గతంలో గురుకుల పాఠశాలలో ఉద్యోగానికై ధరఖాస్తు చేసుకున్నానని బ్రతుకు దెరువు కొరకు ఉద్యోగం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలి : కలెక్టర్



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా అడీషనల్ కలెక్టర్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, సిబ్బందితో కలిసి రోజు మహాత్మగాంధీ వర్ధంతి, అమరవీరుల దినోత్సవం సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన వినతులను అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, సీపీవో సత్యనారాయణలు తీసుకొని అట్టి వినతులపై తగు చర్యలు తీసుకోవాల్సింగా ఆయా శాఖా అధికారులకు సూచించారు.

# సమస్యల వలయంలో ఇల్లంద కస్తూర్బా పాఠశాల

**రాయపర్తి, జనవరి 30, ప్రభాతవార్త**

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కస్తూర్బా పాఠశాల సమస్యల సుడిగుండంలో చిక్కుఉంది. అభివృద్ధి పనుల పేరు చెప్పి ప్రహరి గోడ కూలివేయడం జరిగింది. దానిని తిరిగి నిర్మించడంలో అధికారులు విఫలమయ్యారంటూ కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులు రక్షణ లేదంటూ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. అలాగే సెప్టిక్ ట్యాంక్ నిండిపోయి దుర్గంధంతో కూడిన వాసన వెలువడడంతో టాయిలెట్స్‌కు వెళ్లే పరిస్థితి లేదని బాత్‌రూంలు వినియోగించే స్థితిలో లేవని వారు ఆరోపిస్తున్నారు. వృధాగా నీరు బయటకు వెళ్లే పైపులైన్ పగిలిపోయి అక్కడ అంతా బురదమయం కావడంతో దాన్నుంచి కూడా దుర్వాసన వెలువడుతుందని విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిని సకాలంలో పనిచేసి పూర్తి చేసి హాస్టల్లో ఉండే విధంగా విద్యార్థులకు తోడ్పాటు అందించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. పేరుకు మాత్రమే కంప్యూటర్ ల్యాబ్లను ఏర్పాటు చేసి వాటిలో కంప్యూటర్లను తెలచ్చి పెట్టడం మర్చిపోయారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. వారి వినోదం కోసం ఏర్పాటు చేసిన ప్రొజెక్టర్ కూడా పాడైపోయి చాలా రోజులు అవుతున్నా దానిని పట్టించుకోని రిపేరు చేపించిన దాఖలాలు కూడా లేవని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

**సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్‌రెడ్డి**

కస్తూర్బా పాఠశాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థినీలకు అన్ని నరకాల సౌకర్యాలను కల్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. లేదంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా పోరాటం చేస్తామని ఆయన అన్నారు.








# సమాజంలో ఉన్నతమైన వృత్తి జర్నలిజం

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జిల్లాలోని పాత్రికేయుల కోసం ప్రత్యేకంగా కంటివెలుగుల శిబిరం ఏర్పాటు చేసినట్లు, ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులు వైద్యపరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కంటివెలుగుల కార్యక్రమంలో ప్రత్యేక క్యాంపుల ద్వారా పాత్రికేయులకు, వివిధ వర్గాల వారందరికి క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగానే సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బఫర్‌టీం ద్వారా జర్నలిస్టులకు ఈ సౌకర్యం కల్పించామన్నారు. సమాజంలో అత్యున్నతమైన వృత్తి జర్నలిజం అని, వృత్తిలో భాగంగా పాత్రికేయులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయులు ఉండాలని వివిధ సమస్యలపై అవగాహన కల్పించేందుకు పత్రికలు, టీవీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు వారి కృషి ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆయన అన్నారు. జిల్లాలో 26టీంల ద్వారా కంటివెలుగుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇప్పటివరకు జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కంటి వెలుగుల కార్యక్రమం కొనసాగుతుందని, ఇంకా వైద్యపరీక్షలు చేసుకోని వారు వెంటనే సంబంధిత క్యాంపులకు వెళ్లి వైద్యపరీక్షలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పాత్రికేయులతోపాటు జిల్లా కలెక్టర్ శివలింగయ్య కంటివైద్యపరీక్షలు నిర్వహించుకున్నారు. వైద్యుల సూచనల మేరకు పాయింట్ ఉన్న పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ ద్వారా గ్లాసులు పంపిణీ చేశారు. ఈ వైద్యపరీక్షల్లో జనగామ పట్టణ పాత్రికేయులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.మహేందర్, డాక్టర్ పి.సుగుణాకర్‌రాజు వైద్యపరీక్షలు నిర్వహించుకున్నారు.

# కరాటేలో విశ్వజ్యోతి విద్యార్థుల ప్రతిభ

**నెక్కొండ, జనవరి 30,. ప్రభాతవార్త**

9వ కరాటేకుంటిఫు పోటీలో మొదటి బహుమతులు గోడల్ మెడల్స్ సాధించిన స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ తోపనపల్లి గ్రామానికి చెందిన విశ్వజ్యోతి పబ్లిక్ స్కూల్ విద్యార్థినీలు కందికొండ జోష్న, బానోతు నికిత, కొమ్మనబోయిన భవాని కే.శరత్, శ్రీనితలు గోల్డ్‌మెడల్స్ సాధించారు. రెండవ బహుమతి సింగారము నక్షత్రా, పోగుల కావ్య, కావ్య, బానోతు అంజలి, సిల్వర్, మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా నెక్కొండ ఎస్ఐ సీమా పర్వీన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంచి శిక్షణ ఇచ్చిన కోచ్ రాజును అభినందించి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

